RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 337 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 28, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఉచితాలకు ముగింపు పలకాలి

**బిజెపి కార్యకర్తలతో ప్రధాని మోడీ**



బెంగళూరు,ఏప్రిల్27,(ప్రజా మంటలు): 'ఉచిత పథకాలు' సాంప్రదాయానికి ముగింపు పలకనున్నట్లు ప్రధాని మోడీ గురువారం పేర్కొన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించాల ంటూ బిజెపి కార్యకర్తలనుద్దేశించి వర్చువల్ విధానంలో ప్రసంగించారు. పార్టీ వారెంటీ ముగిసిన తర్వాత ఎన్ని హామీలిచ్చినా అర్థం లేదని పరోక్షంగా కాంగ్రెస్ గురించి వ్యాఖ్యానించారు. ఉచిత పథకాల కారణంగా రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా యని, ఇలా అయితే దేశాన్ని, ప్రభుత్వాన్ని నడపలేమని అన్నారు.ఇటీవల తాము అధికారంలోకి వస్తే ప్రతి గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, బిపిఎల్ కార్డు కలిగిన కుటుంబానికి అన్న భాగ్య పథకం కింద పది కేజీల బియ్యం ఉచితంగా అందిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది.



## మక్కలు,జొన్నల కొనుగోళ్లు చేపట్టండి

- అధికారులకు సిఎం కెసిఆర్ ఆదేశాలు
- ప్రభుత్వ భూముల్లో వీలైతే ఇళ్లకు అనుమతి
- ప్రతినిధుల సభలో సిఎం కెసిఆర్
- 30న సచివాలయ ప్రారంభోత్సవంపై వివరాలు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్27,(ప్రజా మంటలు): అకాలవర్షాలు రాకముందే పంట కోతలు పూర్తయ్యేలా వ్యవసాయశాఖ రైతులను

మిగతా... 2లో



## అబ్ కీ బార్ కిసాన్ సర్కార్

- దేశంలో వ్యవసాయక విప్లవమే లక్ష్యం
- వ్యవసాయరంగ పురోగతిని సాధించేలా చర్యలు
- ప్రభుత్వం మద్దతిస్తేనే వ్యవసాయానికి బతుకు
- తెలంగాణలో లాగా రైతులకు అండదండలు రావాలి
- వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు పెట్టాలి
- ఆహార ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉంది
- బిఆర్ఎస్ ప్రతినిధుల సభలో వ్యవసాయరంగంపై కెసిఆర్

హైదరాబాద్,ఏప్రిల్27,(ప్రజా మంటలు): అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు ముందుకు సాగుతున్నామని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో పార్టీ ప్లీనరీ నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మొదట తెలంగాణ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, తర్వాత గులాబీ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రతినిధుల సభ సమావేశమైంది. ఎంపీ కే కేశవరావు ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రతినిధులనుద్దేశించి మాట్లాడారు. 'రాజకీయ పంథాలో తక్కువ నష్టాలతోని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. పార్లమెంటరీ పంథాలో ఏదైనా సాధించవచ్చని స్వరాష్ట్ర సాధనతో దేశానికి తెలియజేశాం. అదే పంథాలో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన బీఆర్ఎస్ ప్రతినిధుల సభ జరిగింది. ఈ సభలో మంత్రి కేటీఆర్ పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు.

మిగతా... 2లో

## వంద సీట్లతో అసెంబ్లీ ఎన్నికల్లో
# గెలవబోతున్నాం

- తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభంజనం
- వచ్చే ఎన్నికల్లో మళ్లీ గులాబీదే విజయం
- సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలతో మమేకం కావాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి
- క్యాడర్‌లో అసంతృప్తిని తొలగించే ప్రయత్నం చేయాలి
- ప్రతినిధుల సభలో పార్టీ అధ్యక్ష హోదాలో కెసిఆర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్27,(ప్రజా మంటలు): తెలంగాణలో బిఆర్ఎస్ మరోమారు ప్రభంజనం సృష్టించబోతోందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. మళ్లీ గులాబీ పార్టీదే అధికారమని తేల్చి చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వందకుపైగా సీట్లు సాధిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్లీనరీలో కేసీఆర్ మట్లాడారు. ఈ సందర్భంగా ప్లీనరీకి హాజరైన ప్రతినిధులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. 'మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో 63, రెండో అసెంబ్లీ ఎన్నికల్లో 88 సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో 100కుపైగా సీట్లు గెలుస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం వారీగా ప్రభుత్వం నుంచి కూడా ఇద్దరు నాయకులు బాధ్యతలు తీసుకోవాలి. పల్లెనిద్ర వంటి కార్యక్రమాలతో జనంతో మమేకం కావాలి. కరెంటు, రోడ్లు, ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, పశుసంపద, మత్స్య సంపద ఇలా ప్రతీ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశమే ఆశ్చర్యపోయే ప్రగతిని నమోదు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతిని చూసేందుకు మహారాష్ట్ర వాళ్లు సొంత బండ్లేసుకుని వచ్చి చూసిపోతున్నారు. క్యాడర్‌లో అసంతృప్తిని తగ్గించే చర్యలు చేపట్టండి. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం, ప్రజలతో కమ్యూనికేషన్స్ పెంచుకోవడం, నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యాచరణను చేపట్టాలన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రావడమనేది పెద్ద టాస్క్ కాదు. మునపటి కన్నా ఎక్కువ సీట్లు రావాలి అనేది ప్రాధాన్యతాంశం. ఎలక్షన్ షుడ్ బీ నాట్ బై చాన్స్.. బట్ బై చాయిస్. దూపయినప్పుడు బావి తవ్వుతం అనే రాజకీయం నేటి కాలానికి సరిపోదు. తప్పక విజయం సాధిస్తాం. బీఆర్ఎస్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడానికి టీవీ యాడ్స్, ఫిల్మ్ ప్రొడక్షన్ కూడా మన పార్టీ నుంచి భవిష్యత్తులో చేపట్టవచ్చు. అవసరమైతే పార్టీ ఆధ్వర్యంలో టీవీ ఛానల్‌ను సైతం నడపొచ్చని కెసిఆర్ అన్నారు. అలాగే సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో వందకు పైగా స్థానాల్లో గెలుస్తామని పార్టీ ఎమ్మెల్యేలకు చెప్పారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో కంటే ఎక్కువ సీట్లు వచ్చాయన్నదే ముఖ్యమన్నారు. మళ్లీ అధికారంలోకి రావడం పెద్ద టాస్క్ కాదన్నారు. 'జాగ్రత్తగా లేకుంటే మీకే ఇబ్బంది.. నేను చేసేదేం లేదు' అంటూ వ్యాఖ్యానించారు. బాగా పనిచేసిన వారికే టిక్కెట్లు ఇస్తామన్నారు. నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కేడర్‌లో అసంతృప్తిని

మిగతా... 2లో

## దేశంలో గుణాత్మకమైన మార్పు కోసం కృషి

- బిఆర్ఎస్ ఉద్యమ స్ఫూర్తితో పురోగమించాలి
- 75 ఏళ్ల స్వతంత్ర దేశంలో నేటికీ సాగు,తాగునీటి కటకట
- మౌళిక వసతులతో మందగిస్తున్న ప్రగతి
- యువతకు ఉద్యోగావకాశాలు లేక నిరాశా నిస్పృహ
- అంతర్జాతీయంగా దిగజారుతున్న దేశ ప్రతిష్ట
- కెటిఆర్ తీర్మానంపై చర్చించి ఆమోదించిన సభ

హైదరాబాద్,ఏప్రిల్27,(ప్రజా మంటలు): తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ప్రతినిధుల సభ లో పార్టీ ప్రతినిధులు పలు తీర్మానాలపై చర్చించి, ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ దేశంలో గుణాత్మకమైన మార్పును సాధించే దిశగా బీఆర్ఎస్ ఉద్యమ స్ఫూర్తితో పురోగమించాలని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు.

మిగతా... 2లో



## రాహుల్‌కు మద్దతుగా
## కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

- గాంధీభవన్ దీక్షలో పాల్గొన్న పలువురు నేతలు
- నేతలు తీరుపై మండిపడ్డ విహెచ్

హైదరాబాద్,ఏప్రిల్27,(ప్రజా మంటలు): కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు గాంధీభవన్‌లో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. గురు వారం దీక్ష ప్రారంభమైంది. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలు, ఎంపీ మీనాక్షి నటరాజన్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ పీసీసీ అధ్యక్షులు వీహెచ్, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి, పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తన అధికార నివాసాన్ని ఖాళీ చేస్తున్న సమయంలో దేశంలోని

మిగతా... 2లో

## బండి సంజయ్‌పై పిటిషన్ కొట్టివేత

హన్మకొండ,ఏప్రిల్27,(ప్రజా మంటలు): టెన్త్ హిందీ పేపర్ లీక్ వ్యవహారంలో.. తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ బెయిల్ రద్దుపై తీర్పు వెలువడింది. బండి సంజయ్ బెయిల్ ను రద్దు చేయాలని ఏప్రిల్



17న పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిటిషన్ దాఖలు చేశారు.బెయిల్ ఇచ్చిన టైంలో పోలీసులు చేసిన సూచనలు బండి సంజయ్ ఉల్లంఘించారని, విచారణకు సహకరించ ట్లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇరువైపు న్యాయవాదుల హన్మకొండ కోర్టుకు వాదనలు వినిపించారు. ఆ వాదనలను కొట్టేస్తున్నట్లు గురువారం కోర్టు తీర్పు ఇచ్చింది.





## సాంప్రదాయాలకు తిలోదకాలు...
## ఇష్టారాజ్యంగా చిత్రీకరణలు...


**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

ధర్మపురి ఏప్రిల్ 27 (ప్రజా మంటలు) : ధర్మపురి క్షేత్రంలోని ప్రధాన దైవం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి మూల విరాట్టు ఫోటోలు, వీడియోలు ఇటీవలి కాలంలో అడ్డూ అదుపూ లేకుండా సామాజిక మాధ్యమాల్లో నిత్యం దర్శనం ఇస్తున్నాయి. నిత్య నిజరూప దర్శనం ఫోటోలు, వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తీవ్ర విమర్శలకు హేతువు అవుతున్నది.

పూర్వం ధర్మవర్మ మహారాజు ధర్మ దేవత భక్తుడై, ప్రజలను ధర్మ కార్యోన్ముఖులను చేయడానికి చేసిన తపస్సు ఫలితంగా "ధర్మపురి" నామాం కితయై, లక్ష్మీ నరసింహ స్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చేందుకు ఇచ్చట వెలసి ఉన్నాడని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. భక్తులకు కుల ఇల దైవమైన లక్ష్మీ నరసింహుని ఫోటోలు ఒకప్పుడు లభించేవే కావు. దశాబ్దాల క్రితం బ్లాక్ అండ్ వైట్ పాత ఫోటోల విక్రయానికి లైసెన్స్ కలిగిన స్థానికుడు రాయంభట్ల సాంబయ్య వద్ద మాత్రమే ప్రధాన దైవ ఫోటోలు లభించేవి. భక్తాగ్రేసరుడు శేషప్ప విరచిత నరసింహ శతక పద్యాల పుస్తకాలపైన

మిగతా... 2లో

## ప్రజానాడి




## పెన్సిల్వేనియా రాష్ట్రం కీలక నిర్ణయం

- అధికారికంగా దీపావళి సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు

పెన్సిల్వేనియా,ఏప్రిల్27,(ప్రజా మంటలు): హిందువులు ఎంతో వైభవంగా జరుపుకునే దీపాల పండుగ దీపావళికి రోజురోజుకు అంతర్జాతీయంగా ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో లక్షలాదిగా సెటిలైన భారతీయుల కోసం అక్కడి ప్రభుత్వాలు సెలవులు సైతం ఇస్తున్నాయి. ఇక అగ్రరాజ్యం అమెరికాలో భారీ సంఖ్యలో ఉన్న భారతీయులు కూడా ప్రతియేటా దీపావళిని అంగరంగా వైభవంగా నిర్వహించుకుంటారనే విషయం తెలిసిందే. ఏకంగా దేశ అధ్యక్షుడు అధికార భవనం వైట్ హౌజ్‌లోనూ ఈ వేడుకలను నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో తాజాగా యూఎస్‌లోని పెన్సిల్వేనియా రాష్ట్రం కీలక నిర్ణయం తీసుకుంది. దీపావళి పండుగ రోజు స్టేట్ హాలీడే ప్రకటించింది. దీపావళి రోజున సెలవు ఇవ్వాలనే బిల్లును తాజాగా సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మేరకు సెనేటర్ నికిల్ సవాల్ ట్వీట్ చేశారు. దీపావళిని జరుపుకునే



పెన్సిల్వేనియా ప్రజల తరపున ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇక ఈ బిల్లును ఆమోదించడంలో సెనేటర్ జార్జ్ రోత్‌మన్‌తో కలిసి పనిచేయడం తాను గౌరవంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. కాగా, ఈ బిల్లును

మిగతా... 2లో

## బిజెపితో దేశానికి ప్రమాదం

- గద్దెదించితేనే ప్రజలకు విముక్తి
- సిపిఐ సభలో చాడ వెంకట్ రెడ్డి

పెద్దపల్లి,ఏప్రిల్27,(ప్రజా మంటలు): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచివుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే ఆ పార్టీని గద్దెదించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రధాని మోదీ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ.. దేశాన్ని అంబానీ, ఆదానీలకు దారదత్తం చేస్తున్నాడని విమర్శించారు. ప్రైవేటీకరణతో నిరుద్యోగ సమస్య పెరగనుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన

మిగతా... 2లో



# తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన సిఎం కెసిఆర్

### తెలుగు తల్లి విగ్రహానికి నివాళి

**హైదరాబాద్,ఏప్రిల్27,(ప్రజా మంటలు):** తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ (అఓ ఐఅఖీ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అలాగే పార్టీ జెండా ఆవిష్కరించి.. అమరులకు నివాళు లర్పించారు. తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సంబురాలు జరుగుతున్నాయి. తెలంగాణ భవన్ చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్



విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఆ తర్వాత పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరారవు, సంతోష్ కుమార్, మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మధుసూదనా చారి, ఎమ్మెల్యే బాల్క సుమన్ ఉన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ జరుగుతున్నది. ఈ సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జడ్పీ, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మొత్తం 279 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలపై చర్చించి ఆమోదించనున్నారు. భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్ధేశర చేయనున్నారు.

పార్టీ ప్రతినిధుల సమావేశానికి ఆహ్వానం ఉన్న నేతలను మాత్రమే సిబ్బంది లోపలకు అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ పరిసర ప్రాంతాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జనరల్ బాడీ సమావేశంలో పలు కీలక తీర్మానాలపై చర్చలు జరిపి.. నిర్ణయాలు తీసుకోనున్నారు. సీఎం కేసీఆర్ అనుమతితో నేతలు పలు తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు. కాగా తెలంగాణ భవన్‌లోకి మీడియాకు ప్రవేశంలేదు. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిన తర్వాత జరుగుతున్న తొలి జనరల్ బాడీ మీటింగ్ ఇదే కావడం గమనార్హం. ఈ సమావేశానికి 279 మంది ప్రతినిధులకు ఆహ్వానం అందింది. సాయంత్రం 4 గంటల వరకు సమావేశం జరగనుంది.

# దేశంలో గుణాత్మకమైన మార్పు కోసం కృషి

**మొదటిపేజీ తరువాయి..**

'భారతదేశాన్ని 75 ఏండ్ల పరిపక్వ ప్రజాస్వామ్య దేశంగా ఘనంగా చెప్పుకుంటున్నాం. నేటికీ దేశ ప్రజలు తాగు, సాగునీరు, విద్యుత్ అందక అల్లాడిపోతున్నారు. మౌలిక వసతుల కొరతతో దేశ ప్రగతి మందగి స్తున్నది. దేశాభివృద్ధికి చోదక శక్తిగా నిలవాల్సిన యువతకుఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో నిరాశతో కొట్టుమిట్టాడుతున్నారు. సమాజంలో నేటికీ కుల, మత, లింగ వివక్షలు కొనసాగడం విషాదం. ఈ వివక్షల వల్ల భారత సమాజం వికాసం ఆశించిన స్థాయిలో జరగడం లేదు. దేశంలో సామాజిక సమానత్వం కొరవడింది. దళిత, బడుగు, బలహీన వర్గాల



ప్రజలు ఉపాధి లేక మగ్గిపోతున్నారు. భారత రాజ్యాంగం ప్రజలందరికీ హక్కులు, రక్షణ కల్పించినప్పటికీ.. ఇప్పటికీ దళిత, మైనార్టీలపై జరుగుతున్న దాడులు నాగరికతా విలువలను పరిహసిస్తున్నాయి. అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దిగజారుస్తున్న ఈ వైఖరి ఆమోద యోగ్యం కాదు. భారతదేశంలో ఎంతో అద్భుతమైన వనరులు ఉన్నాయి. పాలకుల వైఫల్యంతో ప్రజల దుర్భర పేదరికాన్ని అనుభవిస్తున్నారు. దేశంలో నీటి వనరుల లభ్యత దేశ ప్రజల అవసరాలకు మించిన స్థాయిలో ఉంది. ఏటా దాదాపు 4 వేల బిలియన్ క్యూబిక్ మీటర్ల వర్షం కురుస్తున్నది. 70 వేల టీఎంసీల నీరు నదుల్లో ప్రవహిస్తున్నది. దేశవ్యాప్తంగా కేవలం 20 వేల టీఎంసీల నీటిని మాత్రమే వినియోగంలోకి తెచ్చుకున్నాం. మిగతా 50 వేల టీఎంల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నాయి.

ఇందులో నుంచి మరో 20 వేల టీఎంసీల నీటిని వినియోగించుకుంటే దేశంలో సాగుయోగ్యమైన 41 కోట్ల ఎకరాల్లో ప్రతి ఎకరానికి సాగునీరు అందించవచ్చు. ఇవన్నీ స్వయంగా కేంద్రం వెల్లడించిన గణాంకాలు. 50 వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతుంటే.. దేశ పాలకులు తమాషా చూస్తున్నారు. దేశంలో ఎక్కడ చూసినా తాగు, సాగునీటి కటకటే. భారత్ కన్నా విస్తీర్ణంలోనూ, జనాభా లోనూ చాలా చిన్న దేశాలు పెద్దపెద్ద రిజర్వాయర్లు నిర్మించుకున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద రిజర్వాయర్ జింబాబ్వేలో ఉంది. పాలకులు ఇటువంటి చర్యలు చేపట్టకపోవడంతో అనేకమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తెలంగాణ మినహా.. దేశంలోని అన్నిప్రాంతాల్లో ప్రజలు తాగు, సాగునీరు లేక బాధలు అనుభవిస్తున్నారు. దేశంలో అనేక పట్టణాలు, నగరాల్లో వారం రోజులకోసారి తాగునీరు రావడం లేదు. ప్లలెల్లో మహిళలు మైళ్ల దూరం నడిచి తాగునీరు తెచ్చుకుంటున్నారు. కడివెడు నీళ్ల కోసం వీధిపోరాటాలకు దిగాల్సి వస్తుంది.' అని కేటీఆర్ తీర్మానం ప్రవేశపెట్టారు.

# బిజెపితో దేశానికి ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

సభలో చాడ వెంకట్ రెడ్డి మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని దీంతో సామాన్య ప్రజలపై పెనుభారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలతో అన్ని ధరలు పెరిగాయని అన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం కక్ష పూరీతంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతున్నదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు 2 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రూ.72 లక్షల కోట్ల నల్ల ధనాన్ని తీసుకవచ్చి పేద కుటుంబాలకు రూ.15 లక్షలు ఖాతాల్లో వేస్తామని చెప్పి నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు.

# అబ్ కీ బార్ కిసాన్ సర్కార్

**మొదటిపేజీ తరువాయి..**

వాటిలో దేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన తీర్మానం కూడా ఉంది. ఆ తీర్మానంలోని అంశాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రభుత్వం మద్దతిస్తే తప్ప వ్యవసాయ రంగం నిలబడలేని స్థితి దేశమంతా అలుముకొని ఉంది. కానీ ఈ విషయంలో కేంద్రంలో ఇన్నేళ్లుగా పాలించిన ప్రభుత్వాలు ఎన్నడూ రైతుకు అండగా నిలబడలేదు. దేశంలో రైతులు పంట పెట్టుబడి నుంచి పంట కొనుగోలు దాకా అన్నిదశల్లోనూ అష్టకష్టాలను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలో మాత్రమే దుక్కిదున్నిన దశ నుంచీ పంటల కొనుగోలు దాకా ప్రభుత్వం అడుగడుగునా అండదండలనిస్తున్నది. ల్గ÷తుబంధు పథకం ద్వారా ప్రభుత్వమే రైతుకు పంట పెట్టుబడి సాయాన్ని ఏడాదికి ఎకరానికి 10 వేల రూపాయలిస్తున్నది. రైతు ఏ కారణంచేత మరణించినా ఆ కుటుంబం ఆగం కావద్దని రైతు బీమా



పథకం ద్వారా ఆ కుటుంబానికి రూ.5 లక్షల సాయం అందిస్తున్నది. రైతుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే ఎల్ఐసీ సంస్థకు చెల్లిస్తున్నది. తెలంగాణలోని రైతుబంధు, రైతు బీమా పథకాలను ఐక్యరాజ్య సమితి కూడా అభినందించడం మనందరికీ గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించింది. తెలంగాణ ఏర్పాటైన తర్వాత ప్రతి ఏటా 2.9 కోట్ల ఎకరాల పంట సాగవుతున్నది. దీంతో వానాకాలం, యాసంగి కలిపి దాదాపు మూడు కోట్ల టన్నుల పంటల దిగుబడి వస్తున్నది. నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నపూర్ణ అయింది. రైతు బాధలు తెలిసిన రైతుబిడ్డ మన సీఎం కేసీఆర్ ఏ తంటాలు లేకుండా, ఊరూరా కాంటాలు పెట్టించి మొత్తం ధాన్యాన్ని కొంటూ రైతు బాంధవుడిగా నిలిచారు. ఇదే విధంగా దేశమంతటా జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను స్థాపించడం ద్వారా అటు రైతుకు మేలు చేయడమేకాకుండా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెద్దఎత్తున కల్పించవచ్చు. అద్భుతమైన ఆహార వైవిధ్యం, సంస్కృతి ఉన్న భారతదేశంలో నేడు పిల్లలు, పెద్దలు విదేశీ మెక్ డొనాల్డ్ తదితర కంపెనీల పిజ్జాలు, బర్గర్లు తింటుండటం సిగ్గుచేటైన విషయం. దేశ పాలకులు సరిగా వ్యవహరిస్తే, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను గొప్పగా అభివృద్ధి చేసి, దేశంలో అద్భుతమైన ఫుడ్ చైన్ నిర్మించవచ్చని అన్నారు. మన దేశం బ్రాండ్‌తో విదేశాలకు అనేక ఫుడ్ ప్రొడక్టులను ఎగుమతి చేయవచ్చు. కానీ, ఇపుడు దేశంలో ఆ పని జరగడం లేదు. దిగుమతులే తప్ప ఎగుమతులు జరుగుతున్న దాఖలాలు లేవు. ఈ దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. పంటలు పండాల్సిన పొలాల్లో రైతుల శవాలు తేలుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 13 నెలలపాటు రైతులు ధర్నాలు నిర్వహించారు. ఈ ఆందోళనల్లో 750 మంది రైతులు ఆహుతైపోయారు. అయినా ఈ దేశంలోని అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు. రైతు బాధలు తెలిసిన రైతు బాంధవుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ దేశమంతటా విస్తరించి, పంటలు పండించే రైతులను పాలకులుగా మార్చాలని, హలం పట్టిన చేతులతో కలం పట్టించి చట్టాలను తయారు చేయాలని, మట్టిని పిసికిన చేతులు మంచి ప్రణాళికలను రూపొందించాలని, రైతు సంక్షేమం వర్ధిల్లే విధంగా దేశంలో నిజమైన రైతు రాజ్యాన్ని నెలకొల్పే దిశగా బీఆర్ఎస్ పురోగమించాలని ఈనాటి పార్టీ ప్రతినిధుల సభ తీర్మానించింది. మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువ. కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించాక అనేక రాష్ట్రాల మోడల్స్ తెప్పిచ్చినం. మనం ఎలా ముందుకుపోవాలని మేధోమదనం చేశాను. తలసరి ఆదాయంలో మహారాష్ట్ర, తమిళనాడును దాటవేసి ముందుకు పోతున్నాం. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. మహారాష్ట్ర ప్రభుత్వానికి విజన్ లేదు. మనం అమలు చేస్తున్న పథకాలు అమలు చేస్తే దివాలా తీస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం అంటున్నది. కానీ, తెలంగాణ ఎందుకు దివాలా తీస్తలేదు. 2021-2022కి ముందు జీఎస్టీ ఆదాయం రూ.34వేల కోట్లు ఉంటే.. అంచనా రూ.44వేల కోట్లు పెట్టుకున్నం' అని వివరించారు.

# వంద సీట్లతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలవబోతున్నాం

మొదటిపేజీ తరువాయి..

తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మొత్తం 279 మంది ప్రతినిధులు హాజరయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్ధేశర చేసారు. బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తరువాత జరగుతున్న మొదటి ప్రతినిధుల సభ ఇది. దేశంలో గుణాత్మకమైన మార్పును సాధించే బిఆర్ఎస్ ముందుకు వెళ్ళాలని..కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలను తుదముట్టించేందుకు బీఆర్ఎస్ దేశ వ్యాప్తంగా ఉద్యమాలు నిర్మించాలని..శ్రేణులకు సూచించారు. నూతన విద్యుత్ విధానాన్ని బీఆర్ఎస్ అమల్లోకి తీసుకురావాలని... దళిత బంధు పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని.. దేశంలో మౌళిక వసతుల కల్పన చేయాలని... కేంద్రంలో బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని... మతోన్మాద శక్తుల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సమావేశంలో తీర్మానాలు చేశారు. ఇదే సందర్భంలో



దిశగా బిఆర్ఎస్ ఉద్యమ స్ఫూర్తితో పురోగమించాలని కోరుతూ తీర్మానం ఆమోదించారు. దేశానికి సాగునీటి విధానం రూపొందిం చాలని, వ్యవసాయానికి పెట్టుబడి సాయం దేశ వ్యాప్తంగా అమలు చేయాలని అన్నారు. భారత ప్రజలను ఏకం చేసి బలీయమైన రాజకీయ శక్తిగా బిఆర్ఎస్ ముందుకు వెళ్లాలని.. అన్నారు. బీఆర్ఎస్ నేతృత్వంలో దేశ అవసరాలకు సమగ్ర సాగునీటి విధానం రూపొందించాలని..అన్నారు. తెలంగాణలో వున్న రైతు రాజ్యం దేశం అంతటా స్థాపించాలని..ఇందుకోసం అలుపెరుగని పోరాటం దిశగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కేసీఆర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పనిచేసుకోవాలన్నారు. లేకపోతే నష్టపోతారని, సరిగ్గా పనిచేయని ఎమ్మెల్యేల తోకలు కట్ చేస్తానని హెచ్చరించారు. కాగా ముందుగా కే కేశవరావు ప్రసంగంతో సమావేశం ప్రారంభమైంది. అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగించారు. తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ తీర్మానాలను ప్రవేశ పెట్టారు.

## సాంప్రదాయాలకు తిలోదకాలు...

# ఇష్టారాజ్యంగా చిత్రీకరణలు...

(మొదటి పేజీ తరువాయి)

కూడా స్థానిక దైవం ఫోటో కాకుండా సాధారణ రూపంలో ఫోటో ఉండేది. పుస్తకాలు, క్యాలెండర్ ల ముద్రణ విషయంలో స్వామి వారి ఫోటో వేసుకునేందుకు దేవస్తానం అధికారుల అనుమతి తీసుకునే పద్ధతి ఉండేది.

ప్రస్తుతం ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి ఫోటోలు వీడియోలు ఫేస్ బుక్, యూ ట్యూబ్ లే కాక ఎన్నో చానళ్లు, వ్యకిగత పోస్టింగులలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. సామాజిక మాధ్యమాలలో, ఫ్లెగ్జీలలో ఎక్కడ పడితే అక్కడ ఉంటున్నాయి. ఇటీవలి కాలంలో స్వామివారి నిత్య అలంకరణ ఫోటోలు వీడియోలు అంతటా అగుపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారుల పూర్వ అనుమతులు ఉంటున్నాయో లేదో తెలియదు కాని షార్ట్ ఫిల్మ్స్, వీడియోలలో ఎక్కువగా చిత్రీకరించ బడు తున్నాయి.

ఆగమ శాస్త్రానుసారం స్వయంభూ మూర్తుల వీడియో, ఫోటో తీయకూడదని అనుభవజ్ఞులైన పండితులు చెపుతారు. ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ... ఫోటోలు వీడియోలు తీయరాదని బోర్డులు కూడా ఉంచారు. నిజరూపం వీడియో నిత్యం వచ్చే భక్తులు తీయడాన్ని గమనించిన దేవాదాయశాఖ ఉద్యోగులు సెల్ఫోన్ లు లాక్కున్న, తర్వాత తీసిన చిత్రాలను తొలగించి తిరిగి ఫోన్లు ఇచ్చిన సంఘటనలు సర్వసాధారణమే.

సింహాచలం తదితర దేవస్థానాలలో నిజరూప దర్శన ఫోటోలను ఫోటోల వీడియోల చిత్రీ కరణ చేసి, వైరల్ చేసిన సందర్భాలలో దేవస్థానం అధికారులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడాలు కూడా జరిగాయి.

ఇదిలా ఉంటే...ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి నవరాత్రి ఉత్సవ వేడుకల సందర్భంగా రెండవ రోజు గురువారం అభిషేక ప్రత్యేక పూజలు ఆసాంతం రెండు పెద్ద స్టాండింగ్ కెమెరాలు ఏర్పాటు



చేసుకుని వీడియో చిత్రీకరణ చేయడం విమర్శలకు హేతువు అయింది. వేద పండితులు నిత్యం కూర్చునే స్వామి సన్నిధి మంటపంలో స్టాండులు పెట్టి మరీ రెండు గంటలకు పైగా ప్రత్యేకించి లక్ష్మీ నరసింహ మూర్తుల మూల విరాట్టుల నిజ రూపాలను చిత్రీకరించడం చర్చోప చర్చలకు తావు ఇచ్చింది. 500 రూపాయల ప్రత్యేక అభిషేక టిక్కెట్లు తీసుకున్న భక్తులు తాము లక్ష్మీ నరసింహుల దర్శనాలు సరిగా చేసుకునే అవకాశం నీరుగారి పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. స్వామి నిజ రూపాన్ని గంటల కొద్దీ వీడియో తీసేందుకు దేవాదాయ శాఖ అధికారుల పూర్వ అనుమతులు ఉన్నాయా లేదా అనేది స్పష్టంగా ఉపస్తితులైన విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు చెప్పలేక పోయినా, నిజ రూప ఫోటోలు వీడియోలు తీయడానికి అధికారులు అనుమతించ రాదని స్థానికులు ముక్త కంఠంతో చెపుతున్నారు.

# సిసోడియా కస్టడీ 12 వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ,ఏప్రిల్27,(ప్రజా మంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కాం సీబీఐ కేసులో మనీష్ సిసో డియా జ్యూడిషియల్ కస్టడీ మే 12 వరకు పొడిగించారు. కస్టడీ ముగియడంతో సీబీఐ కోర్టులో మనీష్ సిసోడియాను అధికారులు హాజరుపరిచారు. కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని.. సిసోడియా కస్టడీ పొడిగిం చాలని రౌస్ అవెన్యూ కోర్టును సీబీఐ అధికారులు కోరారు. సీబీఐ వాదనను పరిగణలోకి తీసుకుని.. సిసోడియా కస్టడీని నాగ్ పాల్ ధర్మాసనం పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం సీబీఐ కేసులో ఫిబ్రవరి 26న మనీష్ సిసోడియాను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం తీహార్ జైలులో మనీష్ సిసోడియా ఉంటున్నారు.

## మక్కలు,జొన్నల

# కొనుగోళ్లు చేపట్టిండి

**మొదటిపేజీ తరువాయి..**

చైతన్యం చేయాలని సిఎం కెసిఆర అన్నారు. మక్కలు, జొన్నలు అన్ని పంటలు కూడా గతంలో మాదిరి కొంటామని కూడ ఆప్రకటించారు. మార్క్‌ఫెడ్‌కు ఈ మేరకు ఆదేశాలిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయాన్ని నిలబెట్టి, రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తున్నదని తెలిపారు. దేశ జీఎస్డీపీలో వ్యవసాయరంగం వాటా 23 శాతంగా ఉందన్నారు. 'కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూములు నిరుపయోగంగా ఉన్నాయి. వాటి సర్వే నెంబర్లేసి నా ఆఫీసులో ఇవ్వండి. ఇండ్లు కట్టుకోవటానికి యోగ్యంగా ఉంటే వాటిని తక్షణం పంచేద్దాం అని అన్నారు. మన శాసనసభ్యులు నియోజకవర్గాల్లో చోట జడ్పీ చైర్మన్లు, ఎంపీలు, జిల్లా ఇన్‌చార్జిలను ఉపయోగించుకోవాలి. ఈ 3, 4 నెలల్లో పక్రియ పూర్తి చేయాలి. మన మంత్రులు పారదర్శకంగా పనిచేస్తుండడంతో రాష్ట్రానికి పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఏపీ తలసరి ఆదాయం రూ.2,19,518. ఇది మనకన్నా రూ.లక్ష తక్కువ. ఇంతకన్నా తక్కువ రాష్ట్రాలు 16, 17 ఉన్నాయి. తెలివి ఉంటే బండమీద నూకలు పుట్టించుకోవచ్చని అన్నారు. కొత్త సెక్రటేరియట్ ప్రారంభం సందర్భంగా ప్రజాప్రతినిధులు 12.45 గంటల వరకు అక్కడికి చేరుకోవాలి. 30న మధ్యాహ్నం 1.58 నుంచి 2.04 గంటల వరకు మంత్రులు వారి వారి చాంబర్స్‌కు వెళ్లాలి. సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో బ్రీఫ్ మీటింగ్, లంచ్ ఉంటుందన్నారు. మెయిన్ గేట్ గుండా సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఉద్దేశించింది. నార్త్ ఇస్ట్ గేట్ అధికారుల రాకపోకలకు, సౌత ఈస్ట్ జనరల్ విసిటర్స్ కోసం ఉద్దేశించిందన్నారు.

## రాహుల్‌కు మద్దతుగా

# కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

**మొదటిపేజీ తరువాయి..**

ప్రజలు కంటతడి పెట్టారన్నారు. స్వాతంత్రం కోసం గాంధీ కుటుంబం తన ఆస్తులను త్యాగం చేసిందని గుర్తుచేశారు. దేశమంతా బీజేపీ వ్యవహార శైలిని గమనిస్తుందని తెలిపారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని బీజేపీ అనేక విధాలుగా వేధిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రజలను కలుస్తుంటే బీజేపీకి భయం పట్టుకుందన్నారు. అందుకే రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేశారని విమర్శించారు. పార్లమెంట్లో అధిక శాతం నేరచరిత్ర కలిగిన ఎంపీలే ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే మాజీ ఎంపి విహెచ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని హనుమంతరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీలో అందరూ బలగం సినిమా తరహాలో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. నరేంద్ర మోదీ వచ్చిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఉందా.. లేదా అనిపిస్తుందన్నారు. నల్లధనం తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఇస్తామన్నారని.. ఎన్నో చెప్పారు కానీ ఒక్కటి కూడా ఇవ్వలేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ ఇవ్వలేదన్నారు. రైతులను కూడా మోదీ మోసం చేశారని విమర్శించారు. మోదీ వచ్చాక పబ్లిక్ సెక్టార్లను ప్రైవేట్‌పరం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి అనర్హత వేటు వేసి, ఇల్లు ఖాళీ చేయించడం అంటే ఇంతకంటే దుర్మార్గం ఉండదన్నారు. బండి సంజయ్ నిరుద్యోగ యువత కోసం పోరాటం అంటున్నారని.. తమరు ఇస్తామన్నా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తానని కేసీఆర్ అన్నారని.. ఉద్యోగాలు ఏమయ్యాయి కేసీఆర్ అని నిలదీశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఆర్టికల్ 3 వల్లే తెలంగాణ వచ్చిందన్నారు. బీసీలకు సమయం ఆసన్నమైందని తెలిపారు. రాహుల్ గాంధీకి అండగా అంతా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీకి జరిగిన అన్యాయాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి గ్రామంలో చెప్పాలన్నారు. రాహుల్ గాంధీని పార్లమెంట్లో మోదీ చూడలేకే బయటకు పంపారని అన్నారు. బీజేపీ ఓట్ల రాజకీయం తప్ప ఏం చేయలేదని దుయ్యబట్టారు. ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ ఒక దిక్సూచి అని వీ.హెచ్ పేర్కొన్నారు.

# పెన్సిల్వేనియా రాష్ట్రం కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..**

సెనేట్ 50-0 ఓట్ల తేడాతో ఆమోదించిందని రోత్‌మన్ ట్వీట్ చేశారు. దీంతో ఈ ఏడాది నవంబర్ 12న దీపావళి సందర్భంగా పెన్సిల్వేనియా లోనూ సెలవు రానుంది. ఇక పెన్సిల్వేనియాలో దాదాపు 2లక్షల మంది దక్షిణాసియా ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో చాలా మంది దీపావళి పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఇదిలాఉంటే.. ఇప్పటికే న్యూయార్క్ కూడా దీపావళి రోజున సెలవు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తాజాగా పెన్సిల్వేనియా కూడా అదే బాటలో నిర్ణయం తీసుకోవడంపై భారతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన

# రైతులను ఆదుకోవాలి

## -బిజేపి డిమాండ్

**ధర్మపురి ఏప్రిల్ 27 (ప్రజా మంటలు):** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని స్థానిక ఎమ్మార్వో కు బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం



ఇవ్వాలని అదేవిధంగా మామిడి తోటకు 80 వేల నష్టపరిహారాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పది రోజుల కిందటే రైతులు సెంటర్లకు వడ్లను తెచ్చిన కాంటాలు వేయకపోవడం వల్ల వడ్లు తడిసిపోయాయి. తడసిన వడ్లను ఎలాంటి తరుగు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నా౦. రాష్ట్రంలో వెంటనే ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని. ఓవైపు రైతులు కన్నీళ్లు పెడుతుంటే ఆత్మీయ సమ్మేళనాలు పేరిట బీఆర్ఎస్ లీడర్లు చిందులు వేయడం విడ్డూరంగా ఉన్నది. రైతులకు పకఅతి వైపరీత్యాల కంటే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం, నిర్లక్ష్యంతోనే, రైతులు ఎక్కువగా నష్టం జరుగుతుంది. బిజెపి మండల పట్టణ అధ్యక్షులు సంగేపు గంగారాం.బెజ్జరాపు లవన్ . దళిత మూర్చ రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్. దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్. ఆకుల శ్రీనివాస్. కాంద్రపు రమేష్. నాలుమస్ వైకుంఠం. నరెడ్ల శంకర్. బండారి గణేష్. వీరేశం. కాశెట్టి హరీష్ . కోల రామన్న. తోట శీను. సత్యనారాయణ. సంగి మాధవ్. తదితరులు పాల్గన్నారు.

# రోడ్డుపై ప్రయాణ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి

**కోరుట్ల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో కోరుట్ల మండలం లోని ఏకీన్పూర్ గ్రామంలో ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ పై మొబైల్





స్క్రీన్ మీద అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రయాణికులు ప్రయాణ సమయంలో మద్యం సేవించడం, సెల్ ఫోన్లో మాట్లాడటం, నిర్దిష్ట ప్రాంతంలో వాహనాల పార్కింగ్, ఆటోలో పరిమిత సంఖ్యలో ప్రయాణం చేయాలని అవగాహణ కల్పించారు. ఆన్లైన్లో జరిగే లావాదేవీలపై జరిగే మోసాలపై అవగాహణ కల్పించారు. అలాగే ప్రజలు డిజిటల్ రూపంలో లావా దేవీలు జరపాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులు, కోరుట్ల ఎస్.ఐ. సతీష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎల్. రాజేందర్, పోలీసు కళా బృందం మరియు తదితరులు పాల్గొన్నారు.



హర్షిత్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు వి2యు సొల్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉదయభాస్కర్ అర్చన జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద అన్నదానం. పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు బింగి నరసింహులు, కొత్తపల్లి సుధాకర్, కొత్తపల్లి ప్రకాష్.

కోరుట్ల మండల బీసీ యువజన సంఘ అధ్యక్షునిగా భీమనాతి రవికుమార్ నియామకం




## నేటి నుండి కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఈనెల 28 నుండి జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం నుండి కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కార్యక్రమం



మొదలౌతుందని పీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జనగామలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ యాత్ర తరిగొప్పుల మండల నుండి నర్మెట మండలంలోకి ప్రవేశించి జనగామ మండలం వడ్లకొండ మీదుగా జనగామ పట్టణానికి ప్రవేశిస్తుందని తెలిపారు. ఈనెల 29న సాయంత్రం జనగామ చౌరస్తా లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఉంటుందని 30వ తేదీన పెంబర్తి గ్రామంలో ముగిస్తుందని అక్కడ నుండి ఆలేరు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అత్తమ్మ బోయినపల్లి విజయ గత కొన్ని రోజుల క్రితం మరణించగా 9 రోజుల కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత.

# వార్డు సమస్యలు పట్టించుకోవడం లేదు

- కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆరోపణ

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ సర్వసభ సమావేశం చైర్మన్ పోకల జమున అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో పాలుపం చుకోవాలని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ఫండ్స్ సేకరించాలని కోరారు. గతంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నిధులు ఇచ్చారని మరికొన్ని నిధులు ఇస్తే మున్సిపల్ కౌన్సిలర్స్ అందరికి కూడా అన్ని వార్డులో కూడా అభివృద్ధి జరుగుతుందని, తదుపరి కౌన్సిల్ సమావేశంనికి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానించాలని కౌన్సిల్ పక్షాన చిరు సన్మానం కూడా చేయవలసిన బాధ్యత మనకున్నదని అన్నారు. కుక్కల బాధ కోతుల బాధ విపరీతంగా ఉందని, వెంటనే వాటిని పరిష్కరించాలని, వార్డు లో గతంలో కేటాయించిన పనులు జరగడంలేదని వెంటనే పనులు జరిగే విధంగా చూడాలని కోరారు. టిఆర్ఎస్ కౌన్సిలర్ స్వరూప మాట్లాడుతూ.... ఒక సంవత్సరం నుండి చెబుతున్నా కూడా నాలుగు లైట్లు పెట్టడం లేదని, శానిటేషన్ ట్రాక్టర్ రెగ్యులర్గా రావడం లేదని, వార్డులో ఒక పని కూడా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ పాక రమ, ఎండి. సమాద్ మాట్లాడుతూ.... రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మురికి నీరు దుర్వాసన రావడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ముక్కు మూసుకొని వెళ్లడం జరుగుతుందని వెంటనే మురికి నీరు రాకుండా చూడాలని కోరారు. కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ మాట్లాడుతూ.... వార్డులో ఒక అభివృద్ధి పని కూడా జరగడం లేదని, ఇంతవరకు ఏ పని చేశారో చెప్పాలని నిలదీశారు. ఎన్నిసార్లు చెప్పినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రామచంద్ర మాట్లాడుతూ.... మటన్ విషయంలో డాక్టర్ సూచించిన స్టాంపింగ్ ఉన్న వాటిని మాత్రమే అమ్మాలని మిగతా వాటిని అమ్మొద్దని అన్ని షాపులలో స్టాంపు లేకుండా ఉంటున్నాయని అన్నారు. గతంలో మేము వ్యతిరేకించిన అంశాలను ఏ విధంగా పాస్ చేశారని మున్సిపల్ జాగాలో రేడియలిస్టు భవన్ ఓపెన్ చేస్తే కనీసం సభ్యులకు ఇన్విటేషన్ లేదని సభ్యులను గౌరవించడం లేదని అని అన్నారు. కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ.... వార్డులో గతంలో సాంక్షనైన పనులు జరగడంలేదని వెంటనే జరుగును చూడాలని అన్నారు.



కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్లామ్ ఏరియాకి నిధులు కేటాయించాలని కోరారు. కౌన్సిలర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ.... మున్సిపల్ లో స్టాఫ్ ఎంత ఉన్నారు? ఎవరెవరు ఏ బాధ్యత నిర్వహిస్తున్నారో డిప్యూటేషన్ మీద ఎంతమంది ఉన్నారు దానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలపాలని కోరారు. కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి మాట్లాడుతూ.... వార్డులో ఎటువంటి అభివృద్ధి పనులు జరగడం లేదని వార్డు ప్రజలకు జవాబు చెప్పలేక పోతున్నారని అన్నారు. కౌన్సిలర్ అరుణ మాట్లాడుతూ.... నా వార్డులో శానిటేషన్ ప్రాబ్లం ఉందని వెంటనే పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ వంగల కళ్యాణి మాట్లాడుతూ.... వార్డు సరిహద్దులు సంబంధించి వివరాలు ఇవ్వాలని వార్డులో మిగతావారు సంబంధం లేని విషయంలో జోక్యం చేసుకుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తో పాటు డి.ఈ. టిపిఓ, ఏఈ సానిటరీ ఇన్స్పెక్టర్ పాటు కరెంటు ఎ.ఇ. శంకర్ తదిరులు పాల్గొన్నారు.

# ఘనంగా చైల్డ్ లైన్ 1098 ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్

**కోరుట్ల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** మండలం అల్లమయగుట్ట ఏరియా లో చైల్డ్ లైన్ 1098 ఓపెన్ హౌజ్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది తర్వాత చైల్డ్ వెల్ఫర్ కమిటీ శ్రీనివాస్ మాట్లాడుతూ.... పిల్లలను తమను తాము ఎలా రక్షించుకోవాలి ,బాల్య వివాహాలు,లైంగిక వేదింపుల గురించి వివరించారు. తర్వాత చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ కదారి శ్రావణ్ మాట్లాడుతూ చైల్డ్ లైన్ 1098 అను సంస్థ 0 నుండి 18 సం" లోపు బాలబాలికల గురించి పని చేస్తుందని బాల్య వివాహాలు, బాల కార్మికులు, అనాధ పిల్లలు, లైంగిక వేదింపులకు గురైన పిల్లలు ఎక్కడ కనిపించ ఇందులో భాగంగా పిల్లలందరికీ వారికి గల హక్కులు మరియు విధుల గురించి వివరించి బాలబాలికలకు సంబందించిన చట్టాల గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది.0 నుండి 18 సం" లోపు బాలబాలికలకు సంబందించిన సమస్యలు అయిన బాల కార్మికులు,అనాధ పిల్లలు,లైంగిక వేదింపులకు గురైన పిల్లలు,బిక్షాటన చేయు పిల్లలు ఎక్కడ కనిపించిన చైల్డ్ లైన్ జాతీయ స్థాయిలో పని చేయు ఉచిత ఫోన్ నంబర్ 1098 కు తెలియజేయాలని వారికి సూచించడం జరిగింది.తర్వాత చైల్డ్ వెల్ఫర్ కమిటీ శివ కుమార్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ వారి వారి హక్కులను ఉపయోగించుకుంటూ, తల్లి దండ్రులు మరియు గురువులపట్ల ప్రతి ఒక్కరూ మర్యాద పూర్వకంగా మెలగాలని వారికి సూచించడం జరిగింది.అదే విధంగా 0 నుండి 18 సం" లోపు బాలబాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 తెలపాలని సూచించడం జరిగింది.తర్వాత పిల్లలందరికీ సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు, పాటలు



పచడం జరిగింది. తదనంతరం చైల్డ్ లైన్ 1098 పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ హేమలత మేడం, చైల్డ్ లైన్ 1098 టీం సభ్యులు, రజిత, మానస మరియు అంగన్వాడి టీచర్స్ సరిత, రజిత పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై బిజెపి వినతి పత్రం

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా భారీ వర్షాలు వడగండ్ల వాన కారణంగా జిల్లాలో వరి మామిడి తోటలు పూర్తిగా నేలపాలైనాయని, రైతులు పూర్తిగా నష్టపోయారని నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని, సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు వెంటనే అందించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రైతులకు వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐకెపి సెంటర్లలో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సరికొండ భాస్కర్ రెడ్డి బొజ్జపల్లి సుభాష్ స్టేషన్ ఘన్పూర్ అసెంబ్లీ కన్వీనర్ అంజిరెడ్డి, జనగామ మండల



అధ్యక్షులు తిరుపతి యాదవ్, యువర్ మచ్చ, జిల్లా అధ్యక్షులు మహిపాల్, ప్రధాన కార్యదర్శి కోట వినోద్ పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు చిగురుమామిడి ఎండి. షాబుద్దీన్

**చిగురుమామిడి ఏప్రిల్ 27 ( ప్రజా మంటలు):** ఎంపీడీవో చిగురుమామిడి మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు లక్కీ డ్రా ప్రాతిపదికన లబ్దిదారులను ఎంపిక చేయాలని వినతి. పై విషయం పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా 2022 / 2023 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినటువంటి మైనారిటీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు పారదర్శకంగా చేపట్టాలని తమరికి మనవి చేస్తున్నాము. ఇందులో భాగంగా ఎవరి ఒత్తిడికి తలగకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, ప్రజాప్రతినిధులు సూచించిన వారికి కాకుండా, ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తులకు కాకుండా కేవలం లక్కీ డ్రా ప్రాతిపదికన సర్టిఫికేషన్ చేసి, అదే రోజు ఇంటర్వ్యూలు, సర్టిఫికెట్ల పరిశీలన మరియు అందరి ముందు లక్కీ డ్రా ద్వారా పేదలైన లబ్దిదారులను ఎంపిక చేయాలని మనవి. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలో సైతం లబ్దిదారులు ఎక్కువ ఉన్నందువల్ల లక్కీడ్రా ప్రాతిపదికన లబ్దిదారులను ఎంపిక చేసిన విషయాన్ని తమరికి గుర్తు చేస్తున్నాము. ఇందుకు సంబంధించిన పత్రిక కటింగ్ సైతం దీనితో జత చేస్తున్నాము. కావున లబ్దిదారుల ఎంపిక, పైరవీలకు తావు లేకుండా, ప్రజాప్రతినిధుల సిఫారసు లేకుండా, పార్టీలకతీతంగా పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని మనవి. చేస్తున్నాం. ఓ రాజకీయ పార్టీకి



సంబంధించినటువంటి మేతకు ఈ కార్పొరేషన్ లోను ఇస్తున్నారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ వినతిపత్రం ఇవ్వనైనది. లేనిపక్షంలో ఏదైనా రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తులకు వచ్చినట్లయితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని విన్నవిస్తున్నాం.

# రైతు వడగండ్లు

## (కవిత)



రాళ్ళు, వడగండ్లు
రైతు పాలిట కన్నీళ్లు
అరు నెలల కష్టం
పైరు పైన ఇష్టం
పురిటి బిడ్డ చందం వలె
పసిడి బిడ్డ పెంపకం వలె
రైతు పెంచుకున్న పైరు
ఆ పైరె తన ఊపిరి
పచ్చ ధనం,
పరిచిన పల్లెటూరు బన
పంట పోయే ౹పైరు పోయే
ఎరువు వేసినా ౹కరువు మిగిలే
జడి వానా -వడగండ్లు
రైతు పాలిట-కరువు సంకెళ్ళు
పంట నేల రాలితే
రైతు వెన్ను విరిగింది
దేశ ప్రగతి ఆగింది
ప్రభుత్వమా ఆదుకో
మా రైతన్నని
చేరదీసుకో ..

రచన:
మామిండ్ల అంజయ్య
టీచర్, జనగామ,
సెల్: 9542700333



జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలోని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క రెండో రోజు గురువారం పాదయాత్రలో భాగంగా లింగాల గణపురం మండల నాయకులతో నేలపోగుల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర. పాల్గొన్న నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల నర్సయ్య, యువ నాయకులు గైని ప్రవీణ్, పన్నీరు అరుణ్, వడ్లకొండ శ్రీధర్.

## ఎన్.సి.సి. సబ్ యూనిట్ పొందిన లిటిల్ జీనియస్ పాఠశాల

**కోరుట్ల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** పట్టణంలోని లిటిల్ జీనియస్ ఉన్నత పాఠశాలకు ఎన్.సి.సి సబ్ యూనిట్ ఏర్పాటుకు అనుమతి లభించింది. ఈ మేరకు కల్నల్ వివేక్ షీల్ ఎన్.సి.సి డైరెక్టర్ లేఖను పంపించారు. దీనితో జగిత్యాల జిల్లాలోని ఎన్.సి.సి. ఏర్పాటు కానున్న




ఏకైక పాఠశాలగా రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తికి ఎన్.సి.సి. ఉపయోగపడుతుందని, ఎన్.సి.సి. విద్యార్థులకు ఉన్నత చదువులలో, ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుందని వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎన్.సి.సి. శిబిరం ప్రారంభించబడుతున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ కె. రాధాకృష్ణ, కె. వినోద, డైరెక్టర్ కె. రాజు, అకాడమిక్ అడ్వైజర్ కె. శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 30వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవవ వేడుకలు

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని 30వ వార్డు లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాల్లో గురువారం



కేక్ కట్ చేశారు. రెండు దశాబ్దాల క్రితం ఉద్యమపార్టీకి పురుడు పోసి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని పునః ప్రతిష్ఠించి, అనతికాలంలోనే రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన నేత కేసీఆర్ అని నాయకులు కోరారు. 22 ఏండ్ల ప్రస్థానంలో నాటి నుంచి నేటి వరకు భారత రాష్ట్ర సమితికి అండగా ఉంటున్న పార్టీ శ్రేణులకు, ప్రజలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి ఊడుగుల నరసింహులు, ముత్తిరెడ్డి సేవా సంస్థ జనగామ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పారపు విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు తిప్పారపు ఆనందం, బొల్లం సుభాష్, మెంట నర్సింగరావు, వార్డు మహిళా అధ్యక్షురాలు మాదారపు మరియ, గడిపే రాజకుమార్, తిప్పారపు టింకు రాజమణి, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# దేశంలో ఉచిత విద్యుత్ సాధ్యమా?

వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతు జపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని ఇప్పటికే కెసిఆర్ ప్రకటించారు. ఆయన రేపటి ఎజెండా కూడా ఇదే కాబోతున్నది. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత నిరంతర విద్యుత్..24 గంటల కరెంట్ సరఫరా అన్న నినాదం మొగనుంది. పార్టీ 22వ వార్షికోత్సవ వేడుకల్లో కూడా నేతలు ప్రధానంగా దీనినే ప్రస్తావించడం గమనార్హం. అయితే సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు ఎంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. రాజకీయంగా కొత్త విద్యుత్ విధానాన్ని వ్యతిరేకించిన తెలంగాణ కూడా స్మార్ట్ మీటర్లను తెప్పించక తప్పని పరిస్థితి ఏర్పడబోతోంది. కేంద్రం ఒత్తిడి క్షేత్రస్థాయిలో రైతు అలజడికి కారణమవుతున్నది. ఇదంతా ఉచిత విద్యుత్ నుంచి దశలవారీగా తప్పుకునేందుకే అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయాన్ని విపక్షాలు కూడా అంగీకరిస్తున్నాయి. నగదుబదిలీ పథకం పేరుతో ఉచిత విద్యుత్తుకు వెన్నుపోటు పొడు స్తోందని వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తోందని టిడిపి అంటోంది. కేంద్రం షరతులను వ్యతిరేకించాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం ఇలా మెతక వైఖరి అవలంబిస్తూ రైతు ప్రయోజనాలను పణంగా పెట్టడం సమర్థనీయం కాదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ఉచిత విద్యుత్ సాధ్యమా అన్నది ఆలోచించాలి. అలాగే ఆ మేరకు మన ఉత్పాదకత ఉందా అన్నది కూడా ముఖ్యమే. అనేక గ్రామాలకు, బాయిలకు ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. కెసిఆర్ ప్రకటన వినడానికి సులువుగానే ఉన్నా ఆచరణలో మాత్రం అంత సులువు కాదని గుర్తించాలి. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. ఇకపోతే ఎపిలో 9గంటల ఉచిత కరెంట్ ఇస్తోంది. దీనికి మీటర్లు కూడా బిగిస్తోంది. వ్యవసాయ బావుల వద్ద మీటర్లు పెట్టడం వల్ల మంచి ఫలితాలు సాధించామని, విద్యుత్ కూడా ఆదా అయ్యిందని ఎపి సిఎం జగన్ పదేపదే చెబుతున్నారు. విజయనగరం జిల్లాలో మంచి ఫలితాలు సాధించామని అన్నారు. ఉచిత విద్యుత్ కొనసాగిస్తూనే ఎంత ఖర్చవుతుందో తెలుసుకోవడానికి దీనిని చేపట్టామని అన్నారు. అయితే తెలంగాణ సిఎం కెసిఆర్ మాత్రం మోటర్లకాడ మీటర్లు పెట్టనే పెట్టమని అంటున్నారు. అలాగే కార్పోరేట్ సోలార్ పవర్ కొనుగోళ్లకు కేంద్రం ఒత్తిడి చేస్తోందని మండిపడుతున్నారు. ఇకపోతే జాతీయపార్టీ పెట్టిన కెసిఆర్ దేశవ్యాప్తంగా ఉచిత విద్యుత్ ఇస్తామని అంటున్నారు. ఆయన ఎక్కడ బహిరంగ సభ పెట్టినా ఇదే విషయం



చెబుతున్నారు. అబ్‌కీ బాద్ కిసాన్ సర్కార్ అన్న నినాదం తలకు ఎత్తుకున్నారు. నిజానికి ఉచితాలు ఎంతవరకు అవసరమో చర్చ లేకుండా ఏదైనా ఉచితం అన్న నినాదం ఇప్పుడు రాజకీయ పార్టీలు పలవరిస్తున్నాయి. కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో ఆకట్టుకోవడానికి ఇదే నినాదంగా మలచుకోబోతున్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో వైఎస్ ఇచ్చిన ఉచిత విద్యుత్ నినాదం టిడిపిని దెబ్బతీసింది. అందుకే ఇటీవల వరుసగా రైతు సంఘాలతో మీటింగ్‌లు పెట్టిన బాబు వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అందుకు ప్రాతిపదికగా ఉచిత విద్యుత్ నినాదం ఎత్తుకున్నారు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఇప్పటికే ఉండగా..తాజాగా వ్యవసాయ విద్యుత్‌కు మీటర్ల బిగింపు ఇప్పుడు చర్చనీయాంశంగా.. ఆందోళనకరంగా మారింది. ఎపిలో దీనికి సంబంధించిన అలజడి రేగుతోంది. ఉచిత విద్యత్ ఎత్తేసే కుట్ర అని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే డిస్కంలకు కోట్ల రూపాయల బకాయలు పడ్డాయిన కేంద్రం ఆరోపిస్తోంది. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. అదనపు అప్పులు తెచ్చుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాస్ట్రాలపై ఒత్తిడి పెంచింది. ఉచిత విద్యుత్తు రైతుల హక్కుగా సాధించుకొన్నది. దానిని నగదు బదిలీ పేరిట ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడినది గా మార్చి సంక్షేమ పథకాల సరసన చేర్చడంలో కేంద్రం ఒత్తిడి దాగి ఉంది. అసలే సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని నగదు బదిలీ పథకం ద్వారా మరింత సంక్షోభంలోకి నెడుతుంది. ఇప్పటి వరకు వ్యవసాయం కోసం అందజేస్తున్న ఉచిత విద్యుత్తుకు ప్రభుత్వం ఎలాంటి బిల్లులను వసూలు చెయ్యడం లేదు. ఇకపై మాత్రం రైతులు విద్యుత్ బిల్లులను చెల్లించాల్సిందే. ఆ బిల్లుల మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని చెబుతున్న ప్పటికీ ముమ్ముందు ఈ పథకానికి ప్రభుత్వం నుంచి ముప్పు ఉండదని చెప్పే పరిస్థితి లేదు. వ్యవసాయ విద్యుత్తుకయ్యే ఖర్చం తా ఇకపై ప్రభుత్వమే భరిస్తుంద న్నప్పుడు ఈ విద్యుత్ మీటర్ల కసరత్తంతా ఎందుకన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలన్న జగన్ ప్రభుత్వ నిర్ణయం విమర్శలను పక్కన పెట్టి కొనసాగి స్తోంది. అయితే ఇదంతా కేంద్రం ఒత్తిడి మేరకే అన్నది అందరికీ తెలిసిందే. అయినా విపక్ష టిడిపి దీనిపై విమర్శలు గుప్పిస్తూనే ఉంది. తెలంగాణలో అయితే మీటర్లు బిగించేది లేదని సిఎం కెసిఆర్ ఖరాఖండిగా చెప్పారు. అలాగే విద్యుత్ నియంత్రణ బిల్లును వ్యతిరేకిస్తా మని సిఎం కెసిఆర్ గతంలోనే ప్రకటించారు. భూమ్యాకాశాలను ఏకం చేస్తామన్నారు. ఇక కొత్తగా ప్రతి పాదించిన నగదు బదిలీ ప్రకారం ఒక్కో రైతు వ్యవసాయానికి ఎంత వాడుతున్నది ఖచ్చితంగా లెక్కగట్టి ఆ సొమ్మును తన ఖాతాకు బదలాయించి నగదుగా జమచేయాలన్నది ఈ పథకం ఉద్దేశ్యం. స్మార్ట్‌గా ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడతాయనే ఆందోళన రైతులు అందరిలో వుంది. రైతులపై ఒక్క రూపాయి కూడా భారం మోపబోమని ముప్పై ఏళ్లు ఉచితాన్ని కొనసాగించే సత్తా వుందని ముఖ్యమంత్రి జగన్ ,మంత్రులు చెబుతున్నా అనుమానాలు మాత్రం అలాగే వున్నాయి. ఇప్పుడు ఈ మీటర్లు ప్రవేశ పెట్టడానికి కారణం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ షరతు తప్ప రాష్ట్రం ఐచ్ఛికంగా చేస్తున్నది కాదన్న విమర్శలు ఉన్నాయి. మొత్తంగా సజావుగా సాగిపోతున్న ఉచిత వ్యవసాయ విద్యుత్‌లో అనేక ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## విజయం పొందిన వీరయ్య

బద్దిపడగ అనే గ్రామము పాడిపంటలకు నిలయము. అలాంటి మంచి ఊర్లో వీరయ్య అనే విద్యార్థి ఉన్నాడు. ఆ ఊరిలో ఏడవ తరగతి వరకు మాత్రమే పాఠశాల పై చదువులకు పక్క గ్రామాలైన పాలమాకుల నంగునూరులకు పోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

తల్లిదండ్రులు చదివించలేక పోయారు. రోజు పోయి రావడం చాలా



కష్టంగా ఉంటుంది. చదువు ఆపెయ్యి అని తండ్రి సీనయ్య అన్నాడు. చదువు మీద ఇష్టంతో నేను చదువుకుంటాను అని వీరయ్య అన్నాడు నంగునూరు పాఠశాలకు కొడుకును తీసుకొని సీనయ్య పోయాడు. చాలా విశాలంగా ఉన్న ఆట స్థలాన్ని చూసి వీరయ్య సంబరపడ్డాడు. ఈ పాఠశాలలో రమేష్, శ్రీను కూడా చదువుతున్నారు నాన్న అని అన్నాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక పరీక్షను పెట్టి పెడతాడంట. దానిలో పాస్ అయితేనే అడ్మిషన్ ఇస్తారని రమేష్ చెప్పారు అన్నాడు వీరయ్య.

నీకు భయం ఎందుకు నీవు చదువులో ప్రథమడువే కదా? పెట్టిన పరీక్షలో మంచిగా చెప్పి, రాసి అడ్మిషన్ సంపాదించుకో అన్నాడు కొడుకును ప్రోత్సహిస్తూ.

అటెండర్ ఐలయ్య వచ్చి వీరయ్య పెద్ద సార్ రమ్మంటున్నాడు, అనగానే సీనయ్య వీరయ్యలు ఇద్దరు లేచారు. సీనయ్య గారు మీరు ఇక్కడే కూర్చొండి. ఒక వీరయ్యనే రమ్మంటున్నాడు అని అన్నాడు.

పెద్ద సార్ దగ్గర పోయి నమస్కరించాడు. సార్ నేను బద్దిపడగలో ఏడవ తరగతి వరకు చదివాను. నా ప్రోగ్రెస్ కార్డు అని ప్రోగ్రెస్ కార్డు చూపాడు. ఈ స్కూల్లో మా ఊరు రమేష్, సీనులు కూడా చదువుకుంటు న్నారు సార్ అన్నారు. సార్ మా నాయన అవుసుల పని చేస్తాడు.

అలాగా రమేష్ దోస్తువా1 అయితే నీకు ఒక పరీక్ష. వీరయ్య, ఆ పెట్టెలో కొన్ని పుస్తకాలు ఉన్నాయి. నీకు ఇష్టమైన కథల పుస్తకం తీసుకొని రా అన్నాడు.వీరయ్య లేసి పెట్టదగ్గరికి పోయి తెరిచి చూసాడు. అబ్బో ఎన్ని పుస్తకాలు చాలా బాగున్నాయి, అనుకుంటూ ఒక పుస్తకాలు తీశాడు.

ఆట -పాట, గేయాల పుస్తకము. పైడిమర్రి రాసిన పుస్తకం. ఈ పుస్తకము పత్తిపాక మోహన్ గారు రాసింది. ఇదేమో వర్కోలు రాసిన పుస్తకం. ఇది కందేపి రాణి ప్రసాద్ గారు రాసిన పుస్తకం. అనుకుంటూ అన్ని పుస్తకాలు చూసి, పెందోట రాసిన విచిత్ర స్నేహము తీసుకొని సార్ దగ్గరికి వచ్చాడు.

ఓహెూ పెందోట గారు రాసిన పుస్తకం. ఆ కవిగా బాలల గురించి మంచి కథలు రాస్తూ ఉంటాడు. అవును సారు, ఈ విచిత్ర స్నేహం లో నా కథ కూడా ఒకటి అచ్చయింది సార్ అన్నాడు వీరయ్య. అలాగా కథలు చదువుతావు, కథలు రాస్తావా వెరీ గుడ్. అయితే ఏది ఒక కథ చదువు అనగానే గడగడ కథను హావ భావాలతో చదవడంతో పెద్ద సారు మెచ్చుకున్నాడు. వెరీ గుడ్ నీకు చదువులో కూడా మంచి మార్కులు ఉన్నాయి కాబట్టి నీకు స్వీట్ ఇస్తున్నాను. ఈ అడ్మిషన్ పారం. మునీరుకు ఈ పత్రాన్ని ఇవ్వు అని సంతకం పెట్టి ఇచ్చాడు.

ఎనిమిదో తరగతిలో చేరిన వీరయ్య పదవ తరగతి వరకు మంచిగా, చక్కగా చదివి పదవ తరగతిలో ప్రథమ స్థానం. పాఠశాల పేరు నిలిపాడు.


బాల రచయితగా కూడా పేరు తెచ్చుకొని "నంగునూరు మువ్వలు" అనే పుస్తకాన్ని రాశాడు. దానితో స్వచ్ఛ విద్యాలయంగా నంగునూరు పాఠశాల రావటము. పెద్ద సారు మెచ్చుకోవడం జరిగింది. అలా వీరయ్య పట్టుదలతో ఇష్టంగా చదవడం తో ఆ పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరాడు.

-పెందోట వెంకటేశ్వర్లు,
సిద్దిపేట. 9440524546

# అజరామరాలు...కాళ్ళకూరి నాటకాలు

### ఏప్రిల్ 28...కాళ్ళకూరి నారాయణరావు జయంతి

తెలుగు నాటక రంగ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నాటకాలు... వరవిక్రయము, చింతామణి. ఆ రెండూ తెలుగు వైభవం చాటే నాటకాలు. రెండూ కూడా చలన చిత్రాలుగా రూపొంది ప్రజాదరణ పొందడం విశేషం. వరవిక్రయము అప్పటి సాంఘిక దురాచరాన్ని ఎండగడితే " చింతా మణి" సజావుగా నడిచే జీవితం ఎలా నాశనం



అయిపోవచ్చో అద్దం పడుతుంది. ఆ నాటకాలను రచించి తెలుగు వారి హఅదయా లలో చిరకాలం నిలచి పోయారు కాళ్ళకూరి నారాయణరావు.

నారాయణ రావు కేవలం నాటక రచయిత మాత్రమే కాదు. బహు కళా ప్రపూర్ణులు. సంఘ సంస్కర్త, మొట్టమొదటి ప్రచురణ కర్త, హరికథకులు, కవి, నటులు, నాటకకర్త, పత్రికాధిపతి, మనో రంజని అనే పత్రికను నడిపారు. నాటి సమాజంలో ఉన్న దురాచా రాలను ఎత్తి చూపించి, నాటకాలుగా మలచి, ప్రదర్శించ డమే కాక, సంఘ సంస్కరణను ఆచరణలోనూ చూపించిన మహ నీయుడు కాళ్ళకూరి నారాయణ రావు. చక్కన్ని ఒరవడి, సంస్కారం, అధర్మాన్ని నిర్భయంగా ఎదుర్కొనే శక్తి, ధైర్యం, సామాజిక స్పఅహ, నైతిక విలువలపట్ల విశ్వాసం, బాధ్యతలు విస్మరించిన వారిని వెన్ను తట్టి లేపడం, సాంఘిక దురాచారాలపై ధ్వజం ఎత్తడం, ఇవన్ని కలిగలిపి రూపు దిద్దుకున్న వ్యక్తిత్వం కాళ్ళకూరి నారాయణ రావుది. ఆ కాలంలో కులాంతర వివాహం చేసుకోవడమంటే పెద్ద సాహసం. కళావంతురాలిని పెళ్లి చేసుకున్నారు. తనను కులం నుండి వెలివేసినా, లెక్కచేయని సాహసి, కవితారూప తపస్వి, బహు ప్రతిభా తేజస్వి. సంఘంలోని దురాచారాలను నాటకరాజాలుగా సఅష్టించారు. చింతామణి, వర విక్రయం, మధుసేవ మొదలైన ఆయన విరచిత నాటకాలు అజరా మరమైనవి.

కాళ్ళకూరి నారాయణరావు (ఏప్రిల్ 28, 1871 - జూన్ 27, 1927) నాటకకర్త, సంఘసంస్కర్త, ప్రథ మాంధ్ర ప్రచురణ కర్త, జాతీయ వాది, ఛాయా గ్రహణ వాద్యా దురంధరుడు, 'మహాకవి' బిరుదాంకితులు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరము మండలం, మత్స్యపురి గ్రామంలో 1871, ఏప్రిల్ 28 న బంగారురాజు, తల్లి అన్నపూర్ణమ్మలకు జన్మించారు. అయన రచించిన నాటకాలలో చింతామణి (1921), వర విక్రయం (1923), మధుసేవ (1926) బాగా ప్రసిద్ధిచెందినవి. వాటిని చాలా మంది నాటకాలుగా ప్రదర్శించారు. తెలుగు సినిమాలుగా కూడా నిర్మించబడి మంచి విజయం సాధించాయి. తెలుగు నాటక రంగంలో పది అత్యుత్తమ నాటకాలలో చింతామణి ఒకటి. ఆ నాటకం చాలా ప్రసిద్ధి చెందింది. 1956లో పి.ఎస్. రామకఅష్ణరావు దర్శకత్వంలో ఎన్టీఆర్, భానుమతి ప్రధాన పాత్రలుగా భరణి స్టూడి యోస్ బ్యానర్ పై సినిమాగా నిర్మించారు.

"చింతామణి " నాటకం తెలుగు నాటక రంగాన్ని ఓ ఊపు ఊపింది. ఒక వ్యసనం వ్యక్తిని ఎంత హీన స్థితికి దిగజారుస్తుందో, పర్యవసానాలు ఎంత దారుణ ముగా ఉంటాయో ప్రతిబింబిం చారు. ఆ నాటకానికి కనీ వినీ ఎరుగని ఆదరణ లభించింది. ఆదాయానికి లోటులేకండా ఇంకా మరిన్ని నాటకాలు సమర్పించ దానికి వీలుగా బోళ్ళు డబ్బు తెచ్చి పెట్టింది. చింతామణి నాటకం వేశ్యావఅత్తికి వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న కాలంలో రాయ బడింది. వేశ్యావఅత్తిని నిరసిస్తూ కాళ్లకూరి రచన ఈ నాటకం. ఆనాడు చింతామణిని ప్రదర్శించని నాటక సమాజమంటూ లేదు. ఈ నాటకంలోని పద్యాలు ప్రజల నోటిలో తాండవించాయి. సంస్కార భారతి వారు ఈ నాటకాన్ని ఇటీవల కాలం వరకు ప్రదర్శించారు. ఆ నాటకం బహుళ ప్రాచుర్యం పొందింది. నేటికీ విజయవంతంగా ప్రదర్శిత మవుతోంది.

గురజాడ కాలంలో "కన్యాశుల్కం", తరువాత "వరవిక్రయం" అంతటి ఘనత లభించింది. రెండూ తెలుగు నాటక రంగ ఇతిహాసంలో ఆణి ముత్యాలే. కన్యాశుల్కం అప్పటి సాంఘిక దురాచారాన్ని ఎదుర్కొం టే, వర విక్రయం ఆ కాలం సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ ఆ సాంఘిక దుస్థితిని ఎండకడుతూ వచ్చింది.

గురజాడ " కన్యాశుల్కం" సాంఘిక దురాచారాలని ఖండిస్తూ, మార్పుకు అంకురార్పణ చేస్తే, కాళ్ళకూరి నారాయణరావు గారి సాంఘిక నాటకం - వరవిక్రయం (1921), అప్పటి సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ అనర్థ హేతు చర్యలు వ్యతిరేకిస్తూ, సాంఘిక ధర్మానికి పాటుపడింది.

ఆ కాలంలోని సామాజిక సమస్యలకు తనదైన విచార ధారతో విశ్లేషించి, లోకం తీరును వరవిక్రయం రూపంలో మలిచారు. పెళ్ళి చేసుకోవడానికి భారీగా కట్న కానుకలు వసూలు చేస్తూ, వివాహం ఐదు రోజులు జరిపించుకొని, వైభవోపేతముగా సేవలు చేయించుకోవడం, పిల్ల తల్లి తండ్రులను అప్పుల ఊబిలోకి నెట్టి వేయడం వంటి పరిస్థితులను ప్రతిఘటించడానికి, నైతిక భాధ్యతలను నిర్వర్తించేందుకు పిలుపు నిచ్చారు. సి.పిల్లయ్య 1939 లో వర విక్రయము సినిమా తీసారు. భానుమతి రామకఅష్ణ ఆ సినిమాలో కాళింది గా నటించారు. ఈ చిత్రం ద్వారా ఆమెకు మంచి పేరు వచ్చింది. సింగరాజు లింగరాజుగా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి గారు వేశారు. "నటన అంటే అది" అని అనిపించు కున్నారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

ఆయన రచనలలో...మద్యపానం వలన కలిగే దుష్పరిణామాలను ఎత్తి చూపిన నాటకం మధుసేవ. అలాగే రాజరాజ నరేంద్రుని కుమారుడని పేర్కొనే సారంగ ధరునికీ, చిత్రాంగికీ నడుమ జరిగిన కథ చిత్రాభ్యుదయం. అంతేగాక పద్మ వ్యూహం (1919) , సంసార నటన (1974 కళలో ధారవాహికగా ప్రచురితం) మొదలైన నాటకాలు కారణంలేని కంగారు (1920), దసరా తమాషాలు (1920), లుబ్ధ గ్రేసర చక్రవర్తి (1906), రూపాయి గమ్మత్తు (1920), ఘోరకలి (1921), మునిసిపల్ ముచ్చట్లు (1921), విదూషక కపటము (1921) వంటి ప్రహసనాలు ఆయన రచించారు. కాళ్ళకూరి 1919 లో రాసిన " పద్మవ్యూహం" నాటకంలో పద్యాలతో ఉన్న సంభాషణలను పొందు పరిచారు.

ప్రముఖ రంగస్థల నటులు గుమ్మడి గోపాలకఅష్ణ...కాళ్లూరి శిష్యులు కాగా, కొత్తె వెంకటాచారి నారాయణరావు... నాటకాల మీద పి.హెచ్.డీ చేశారు. కాళ్ళ కూరి 1927, జూన్ 27న మరణించారు.

# మహా రాజకీయాలు కొత్త దిశగా...

మహారాష్ట్ర రాజకీయాల్లో మార్పులు రానున్నా యా? మహారాష్ట్ర స్ట్రాంగ్‌మ్యాన్‌గా పేరొందిన నేషన లిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధ్యక్షుడు శరద్ పవార్ అన్న కుమారుడు అజిత్ పవార్ బీజేపీలో చేరుతా రంటూ వచ్చిన వార్తలు వేడి పుట్టించాయి. అజిత్ పవార్ నేతృత్వంలో ఎన్సీపీ వర్గం బీజేపీలో చేరితే తాను బీజేపీతో తెగతెంపులు చేసుకుంటానంటూ ప్రస్తుత ముఖ్య మంత్రి, శివసేన చీలిక వర్గం నాయకుడు ఏక్‌నాథ్ షిండే హెచ్చరించారు. షిండే, బీజేపీతో సంకీర్ణ ప్రభుత్వా న్ని ప్రస్తుతం




నడుపుతున్నారు. బీజేపీ నాయకులతో ఆయనకు పలు విషయాల్లో సరిపడటం లేదు. అలాగే, షిండే వ్యవహార శైలిపై బీజేపీ నాయకుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఈ నేప థ్యంలో షిండే వర్గంతో తెగ తెంపులు చేసుకుని అజిత్ పవార్ నేతృత్వంలో ఎన్సీపీ ఎమ్మెల్యేలను చేరదీయాలని బీజేపీ యోచిస్తోంది. ఇందుకు తగిన విధంగా ఎమ్మెల్యేలకు గాలం వేసేందుకు ప్రయత్నిస్తోంది.

అయితే, దీనిపై షిండే వర్గం నుంచి వ్యతిరేకత రావడంతో బీజేపీ వ్యూహం మార్చుకున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేకాకుండా, ఎన్సీపీని చీల్చే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని ఆ పార్టీ అధ్యక్షుడు శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే కూడా హెచ్చ రించారు. పారిశ్రామికంగా, ఆర్థికంగా దేశానికి రాజధా నిగా పేరొందిన ముంబాయిలో రాజకీయ అస్థిరత ఉంటే తమ వ్యాపార సామ్రాజ్యాలు సజావుగా సాగవన్న బెదురు పారిశ్రామిక, కార్పొరేట్ దిగ్గజాల్లో ఉంది. దేశా న్ని కుదిపేస్తున్న హిండెన్‌బర్గ్ వ్యవహారంలో కార్పొరేట్ దిగ్గజం గౌతమ్ అదానీని దోషిగా వేలెత్తి చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యం తెలిసిందే. మహారాష్ట్ర రాజకీయాలనే కాకుండా, దేశ రాజకీయా లను ప్రభావితం చేసే శక్తి గల ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్‌ని గురువారం నాడు అదానీ కలుసుకుని రెండు గంటలు పైగా చర్చలు జరిపారు. హిండెన్‌బర్గ్ అదానీపై చేసిన ఆరోపణల ప్రభావం దేశ రాజకీయాల్లో స్తబ్దతకు దారి తీసింది.

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఎటువంటి చర్చ జరగకుండా వాయిదా పడటానికి ఇదే కారణం. మరి కొద్ది రోజుల్లో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావే శాల్లో కూడా ఎటువంటి చర్చ జరగకపోతే ప్రభుత్వం ప్రతిష్ట మరింత మసకబారు తుంది. ప్రతిష్టంభన తొలగకపోతే ప్రభుత్వానికే కాకుండా ఆయనకూ ఇబ్బం దికరమే. అందుకే, ప్రతి పక్షాలకు నచ్చజెప్పేందుకు పవార్ మధ్యవర్తిత్వం వహిస్తే మంచిదని ప్రధాని మోడీ భావిస్తున్నట్టు కనిపి స్తోంది. హిండెన్‌బర్గ్ వ్యవహారంపై ఇతర ప్రతిపక్షాలు సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేయాలని కోరు తుండగా, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కమిటీ చేత దర్యాప్తు చేయిస్తే చాలు నని శరద్ పవార్ చేసిన ప్రకటనను బట్టి ఆయన ద్వారా ప్రతిష్టంభనను కరిగించే ప్రయత్నాలు చేయించాలని ప్రధాని ఆశిస్తున్నట్టు కనిపి స్తోంది. అదానీకీ, పవార్‌కీ దశాబ్దాలుగా స్నేహ సంబంధాలున్నాయి. వాటిని పుర స్కరించుకుని ఆయన పవార్‌ని మర్యాద పూర్వకంగానే కలిసి ఉండవచ్చు. అంతేకాకుండా, జేపీసీని ఏర్పాటు చేయాలన్న డిమాండ్ విషయంలో పవార్ కొంత మెత్తబడినట్టు తెలుస్తోంది. అయితే, జేపీసీలో బీజేపీ ఎంపీల సంఖ్య ఎక్కువ ఉండ వచ్చునేమోనన్న సందేహాన్ని ఆయన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. పార్లమెంటులో బీజేపీకి ఇప్పుడు సంపూర్ణ మైన మెజారిటీ ఉన్నందున స్పీకర్ ఏర్పాటు చేసే జేపీసీలో సహ జంగానే బీజేపీ సభ్యులు ఎక్కువ మంది ఉండే అవకాశం ఉంది. గతంలో రాజీవ్‌గాంధీ హయాంలో బోఫోర్స్‌పై జేపీసీలో కూడా కాంగ్రెస్ ఎంపీలే ఎక్కువ మంది ఉన్నారు. ఇప్పుడు ఏర్పాటు చేయనున్న జేపీసీపై కాంగ్రెస్ ఇతర పార్టీలు అభ్యంతరాలు లేవనెత్తితే, బోఫోర్స్‌పై జేపీసీ గురించి ప్రస్తావించి నెగ్గుకు రావచ్చు న్నది పాలకపార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. జేపీసీకి తాను వ్యతిరేకం కాదని స్పష్టం చేయడం ద్వారా పవార్ ఇతర పార్టీల నాయకులతో సంప్రదింపులు జరిపేందుకు మార్గాన్ని సుగమం చేసుకున్నారు. ప్రతిపక్షాల్లో పవార్ మాటకు విలువ ఇచ్చే పార్టీలు ఇంకా ఉన్నాయి. అందు వల్ల జేపీసీపై ఏర్పడిన ప్రతిష్టం భనను తొలగించేందుకు పవార్ దౌత్యాన్ని అధికార పార్టీ ఆశిస్తున్నట్టు కనిపిస్తోంది. శరద్‌పవార్‌ని రంగంలోకి దింపేందుకే ఆయనకు సన్నిహితుడైన అదా నీని కేంద్ర నాయకులు పంపిఉండ వచ్చు. ఇప్పుడు సమస్య అదానీ వల్లే ఉత్పన్నమైంది కనుక ఆయననే ముందుకు తోస్తే పరిష్కార మార్గం దొరకవచ్చని కేంద్ర నాయకులు భావిస్తున్నట్టుగా కనిపిస్తున్నది. పారిశ్రామికవేత్తలకు ఒక్క అధికార పార్టీలోనే కాకుండా ఇతర పార్టీల్లో కూడా మిత్రులు ఉంటారు. అన్ని వైపుల నుంచి ప్రయత్నాలు సాగిస్తే ప్రతిష్టంభన తొలగిపోవచ్చన్నది కేంద్ర నాయ కుల వ్యూహంగా కనిపిస్తోంది.

# మరుగున పడిన పివికి భారతరత్న డిమాండ్

మాజీప్రధాని పి.వి. నరసింహారావుకు భారతరత్న ప్రదానం చేయాలన్న సంకల్పాన్ని బిజెపి పట్టించుకోవడం లేదు. సచిన్ టెండుల్కర్, లతా మంగేష్కర్ కన్నా పివి లోకువయ్యాడా అన్న విమర్శలు వస్తున్నాయి. పివికి భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ, తెలంగాణ శాసనసభ గతంలోనే తీర్మానం చేసినా బిజెపి పెద్దగగా పట్టించుకోలేదు. అలాగే ఇక్కడ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్న బిజెపి ఇప్పటికైనా పివికి గౌరవం దక్కించాలి. దేశంలో ఊరూపేరు లేని వారికి భారతరత్నలు వచ్చాయి. అయినా పివికి మాత్రం గుర్తింపు రావడం లేదు. మోడీ అధికారం చేపట్టి 9 ఏళ్లు దాటినా ఆయన సేవలను గుర్తించడం లేదు. రాజకీయ కోణంలో ప్రణబ్ ముఖర్జీకి ఆయన బతికుండగానే భారతరత్న అందించారు. పివికి మాత్రం ఆ ఖ్యాతి దక్కడం లేదు. పి.వి. నిర్వహించిన పాత్రకు, మొత్తంగా సుదీర్ఘమైన రాజకీయ జీవితానికి, వ్యక్తిగతంగా ఆయనలోని పాండిత్యానికి? ఎన్ని బిరుదాలనైనా ఇవ్వవచ్చు. భారతరత్నకు ఆయన అర్హుడు కారని ఎవరూ అనలేరు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం పివి సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలు చేసింది. తొలిదశ తెలంగాణ ఉద్యమం అనంతరం, నాటి ప్రధాని ఇందిరాగాంధీ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన పి.వి. నరసింహారావు, బలమైన జై ఆంధ్ర ఉద్యమం కారణంగా కొద్దికాలానికే రాజీనామా చేయవలసి వచ్చింది. ఉన్న కొద్దికాలంలో చేసిన భూసంస్కరణల కారణంగా కూడా ఆయనకు రాజకీయ శత్రువులు పెరిగిపోయారు. ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయాక, ఆయన కార్యస్థానం దేశ రాజధానికి మారిపోయింది. వెంకయ్యనాయుడు కేంద్రమంత్రిగా ఉండగా పివికి గుర్తింపు తీసుకుని వస్తామని అన్నారు. కానీ జరగలేదు. అలా పి.వి. నరసింహారావు స్మృతిని కైవసం



చేసుకోవడానికి బిజెపి కూడా ప్రయత్నించింది. సర్దార్ పటేల్‌ను కాంగ్రెస్ చరిత్ర నుంచి తప్పించి, తమ ఖాతాలోకి విజయవంతంగా మళ్లించగలిగిన బిజెపికి, నరదసింహారావు కూడా ఒక లక్ష్యం అయ్యారు. ఆయన హయాంలోనే బాబ్రీ మసీదు విధ్వంసం జరగడం, ఆర్థిక సంస్కరణలు అమలు జరపడం, మితవాద రాజకీయాలపై పెద్దగా వ్యతిరేకత లేదన్న అభిప్రాయం ప్రచారంలో ఉండడం?ఇవన్నీ పి.వి.ని అభిమానించ డానికి బిజెపికి కారణాలయ్యాయి. భారతీయ జనతాపార్టీకి తెలంగాణ విషయంలో ఆసక్తి, అవకాశాలూ ఉన్నాయి. తెలంగాణలో కాలు మోపాలని చూస్తున్న బిజెపి పివికి భారతరత్నపై నోరు మెదపాలి. ఇప్పుడు తెలంగాణలో చరిత్రను తమ ఖాతాలోకి మళ్లించు కోవడానికి బిజెపి ప్రయత్నిస్తున్నది. బిజెపి నేతలు చేస్తున్న పర్యటనలు, దర్శిస్తున్న ప్రాంతాలు అంతా కూడా రాజకీయ లబ్ధికోసమే తప్ప మరోటికాదు. పి.వి. నరసింహారావును తమ చరిత్రలో భాగం చేసుకోవడం ద్వారా కెసిఆర్ ఓ మంచిపనిచేశారు.

బిజెపి భారతరత్న ఇచ్చివుంటే తెలంగాణలో ఆ పార్టీకి మంచి ఫలితం ఉంటుంది.ఇటీవలే పి.వి. నరసింహారావు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి పి.వి. పేరు పెట్టాలని కూడా తీర్మానంలో కోరారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### తక్షణ పరిహారం చెల్లించాలని వినతి
### అధికారులను కోరిన బిజెపి నేతలు

**నిజామాబాద్,ఏప్రిల్27,(ప్రజా మంటలు):** జిలో వివిధ ప్రాంతాల్లో వడగళ్లు, అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను బిజెపి నేతలు పరిశీలించారు. రైతులకు భరోసా కల్పించారు. అధికారులకు వినతిపత్రాలు అందచేసి ఆదుకోవాలని కోరారు. తోణ పరిహారం అందేలా చూడాలన్నారు. ఆర్మూరు నియోజకవర్గంలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటను బిజెపి నాయకురాలు ఆలూరు విజయ భారతి , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి , ఆర్మూరు టౌన్ అధ్యక్షుడు జెస్సు అనిల్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అంతరెడ్డి హరీష్ రెడ్డి , ఇతర స్థానిక బిజెపి నాయకులు పరిశీలించారు. కలెక్టరేట్ మరియు ఎమ్మార్వో ఆఫీసులో రైతులను ఆదుకోవాలని, నష్టపరిహారం ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.

నిజామాబాద్ జిల్లా బోధన్ అసెంబ్లీ నియోజకవర్గంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రాంతాలలో బిజెపి బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి , స్థానిక బిజెపి నాయకులతో కలిసి బాధిత రైతులను పరామర్శించి, వారికి న్యాయం





జరిగేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలో సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అకాల వర్షాలకు మోర్తాడ్, భీంగల్ మండలాలలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు బాల్కొండ నియోజకవర్గ నాయకులు డా. ఏలేటి మల్లిఖార్జున్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు. వారికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా



కల్పించారు. నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గంలో పలు గ్రామాలలో అకాల వర్షాలకు పొలాలలో పంట నష్టపోయిన రైతులను, కొనుగోలు కేంద్రాలలో పంట నిల్వ చేసి వర్షాలకు తడిసిపోవడంతో నష్టపోయిన రైతులను పరామర్శించి వారికి భరోసా కల్పించారు బిజెపి నిజామాబాద్ రూరల్ నాయకులు, బిజెపి కార్యవర్గ సభ్యులు దినేష్ కులాచారి ఇతర బిజెపి నాయకులు

# ఉద్యమ కారుడు “పిట్టల”కు ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవి?



తెరాస సీనియర్ నేత, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కారుడు, శాసన సభలో తెరాస పక్ష ప్రతిపక్ష నాయకుడు, తొలి మలి తెలంగాణ ప్రభుత్వాలలో భాగస్వాములు, ఒకప్పుడు ప్రభుత్వాధినేత తర్వాత స్థానంలో ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని, పార్టీని వీడిన పరిస్థితుల్లో, ఈటల లోటును పూడ్చడం పై తెరాస అధినేత దఅష్టి సారించారు. ఈటల రాజేందర్ ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా, ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో అన్ని సందర్భాలలో ఆయన చురుగ్గా పాల్గన్న తీరు తెలంగాణ ప్రజలకు విదితమే. ఈటలను వెళ్లగొట్టడం, విచారణలు జరిపించడం, ఆయన అనుచరులను ఆయన నుండి దూరం చేసే పనిలో నిమగ్నం కావడం ఒక ఎత్తు అయితే, రానున్న సాధారణ ఎన్నికలో ఈటల లోటు పూడ్చగల అర్హుడయిన వ్యక్తి కోసం తెరాస అధినేత గత కొంత కాలంగా సీరియస్ గా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పోయిన చోటే వెదకడం విజ్ఞుల లక్షణం అనే భావనతో, బిసి వర్గాల నుండి మరో నాయకుని అక్కున చేర్చుకునే దిశగా తెరాస అధిష్టానం పావులు కదుపుతోంది. ఈటల రాజేందర్ అనుపస్థితిలో రాష్ట్రంలో అత్యధిక జనాభా సంఖ్యను కలిగిఉన్న, భారాస పార్టీకి అనుకూలంగా ఉంటున్న “ముదిరాజ్' సామాజిక వర్గానికి తెలంగాణ రాష్ట్ర చట్ట సభల్లో పూర్తిగానే ప్రాతినిధ్యం లేకుండా పోయింది. రాష్ట్ర శాసన మండలిలో కూడా ఈ సామాజిక వర్గానికి మొదటి నుండి ఎలాంటి ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో.. ముదిరాజుల సామాజిక వర్గం నుండి అన్ని రకాలుగా అర్హత కలిగిన వ్యక్తిని ఎంపిక చేసేందుకు అధికార బీఆరెఎస్ పార్టీ తీవ్రస్థాయిలో కసరత్తును ప్రారంభించినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా ఈటల సామాజిక వర్గం నుండే అలాంటి నేత కోసం యత్నాలు జోరుగా సాగుతున్న విషయాలు చర్చలకు వస్తున్నాయి.

అయితే అదే సామాజిక వర్గం నుండి పలుకుబడి కలిగిన సరైన వ్యక్తిని ఎంపికచేసి విషయంలో మూడు ప్రధానమైన అంశాలను తెరాస అధిష్టానం పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. “ముదిరాజుల సామాజిక వర్గం ప్రజలతో సత్సంబంధాలను కలిగిఉండి అందరికీ ఆమోద యోగ్రమైన వ్యక్తి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నిజాయితీగా కష్టపడి పనిచేసిన అనుభవం కలిగి ఉండటం” లాంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు.

ముదిరాజుల సామాజిక వర్గం నుండి గతంలో అగ్రభాగాన నిలిచిన ముఖ్యనేత కాసాని జ్ఞానేశ్వర్ ఇటీవలి కాలంలో తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా నియమితులైన విషయం తెలిసిందే...

ఈ పరిస్థితుల నేపథ్యంలో ముదిరాజుల సామాజిక వర్గం నుండి ప్రతిభ, పలుకుబడి కలిగిన కొత్త నాయకులను రాజకీయంగా ప్రోత్సహించాలని బీఆర్ఎస్ అధినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ముదిరాజ్ కుల సంఘాలతో సత్ సంబంధాలను కలిగి ఉన్న ప్రముఖ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు, మత్స్య పరిశ్రమపై సంపూర్ణ అవగాహన కలిగి మత్స్య కార్మిక పక్షపాతిగా ఉన్న పిట్టల రవీందర్ పేరును పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది. తెలంగాణ జే ఏసీ సమన్వయ కర్తగా, కన్వీనర్ గా, రాష్ట్ర విద్యా వంతుల వేదిక ప్రధాన బాధ్యునిగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రధాన భూమికను పోషించిన పిట్టల రవీందర్ తెలంగాణ ముదిరాజ్ మహా సభ”ను స్థాపించి, దానికి ముఖ్య సలహాదారునిగా రాష్ట్ర వ్యాపితంగా ముదిరాజ్ సామాజిక వర్గ ప్రజలతో సత్సంబంధాలను కలిగి ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన రోజునుండి రాష్ట్రంలోని మత్స్య పరిశ్రమపై విశేష పరిశోధన చేసి, ఆ రంగాన్ని అభివద్ధి పరిచేందుకు అనేక వ్యాసాలు రాయడమే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద మత్స్యరంగ నిపుణునిగా పాల్గంటూ ముఖ్యమంత్రి దఅష్టిని ఆకర్షించారు. అంతే కాకుండా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన మత్స్యకార కులాల ఐక్య వేదిక SOUTH INDIAN FISHERMEN COMMUNITIES ASSOCIATION (SIFCA) ను స్థాపించి దానికి వ్యవస్థాపక కన్వీనర్ గా కొన సాగుతున్నారు కూడా.

రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో “తెలంగాణ జేయేసి” సమన్వయ కర్తగా వేలాది జేయేసీలను ఉద్యమ కార్యాచరణలో సమన్వయం చేయడంతో పాటుగా, వేలాది మంది ఉద్యమ కారులతో పిట్టల రవీందర్ ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉన్నారు. “తెలంగాణ జేయేసీ”లో భాగస్వాములుగా కొనసాగిన అనేక ప్రజాసంఘాలు, కులసంఘాలు, రాజకీయపార్టీల నాయకులందరినీ ఉద్యమం లోకి సమన్వయ పంచడంలో పిట్టల రవీందర్ ముఖ్య భూమికను పోషించారు.

ఒక ప్రజాకవిగా, ప్రముఖ రచయితగా, సీనియర్ జర్నలిస్టుగా, ఉద్యమ కారునిగా, మేథో సంపత్తి కలిగిన ఆలోచనా పరునిగా, విద్యావంతునిగా రవీందర్ గడచిన 35 సంవత్సరాల ప్రజా జీవితంలో ప్రదర్శించిన విశేష ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్, ఆయనను స్వయంగా తన ఇంటికి పిలి పించుకుని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించి గుర్తింపు ఇస్తామని ఏడాదిన్నర క్రితమే స్పష్టమైన హామీ ఇచ్చినట్లు పార్టీ ముఖ్యులు ఈ సందర్భంగా గుర్తుకు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పిట్టల రవీందర్ కు ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లేదా ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టాలని కేసిఆర్ నిర్ణయించినట్లు చర్చలు జరుగుతున్నాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# పాశిగ్రాం ప్రాంత గ్రామ ప్రజల భవిష్యత్ ను కాలరాస్తున్న ప్రభుత్వం

### జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అరెస్ట్ అక్రమం- కాంగ్రెస్ నాయకుల విమర్శ

**ధర్మపురి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** వెల్గటూర్ మండలం పాషిగామ గ్రామంలో నిర్వహిస్తున్న పోచమ్మ బోనాలకు వెళ్తున్న జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు (Ex. జెడ్పీచైర్మన్) అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చెయ్యడాన్ని కంగరేశ్ నాయకులు ఖండించారు. ఈ సంద్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. పాశి గామ గ్రామ ప్రజలు వాళ్ళ ఊర్లో పోచమ్మ బోనాలు నిర్వహించుకుంటున్నాం అని మనల్ని ఆహ్వానిస్తే లాండ్ ఆర్డర్ ఇష్యూ అని మమ్మల్ని పోలీసుల హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని, ఇథనల్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా వెల్గటూరు మండలంలోని ఐదు గ్రామాల ప్రజలు గత 28 రోజులుగా తిండి తిప్పలు మాని ఎప్పుడు ఏం జరుగుతుందో అని, ఎవరు వచ్చి ఏం చేస్తారో అని భయపడుతూ, ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా వారు పోరాటం చేస్తున్నారని మీ పార్టీ గ్రామ అధ్యక్షులు సర్పంచ్లే ఈ ప్రాజెక్ట్ వద్దు అని తీర్మాన చేసారని విమర్శించారు. ఇంకా, మిషన్లు తెప్పించి పనులు మొదలు పట్టాడాన్ని ఏమని అర్థం చేసుకోవాలని, ఈ ప్రాజెక్ట్ వల్ల దాని వేస్టేజ్ గోదావరిలో కలిసి నీళ్ళు మొత్తం కలుషితం కావడం జరుగుతుందని,గోదావరిని అనుకొని ఉన్న ప్రాంతాలు మొత్తం ఇబ్బందులు పడటం జరుగుతుందని ఇథనల్ ప్రాజక్ట్ ఏర్పాటు చేస్తే దాని వల్ల కలిగే నష్టాలు ఎం ఉన్నాయో ఇక్కడి ప్రాంత ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి పైన ఉన్నదని అఖిల పక్ష సమావేశం



ఏర్పాటు చేసి కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని ఈ రోజు చట్టం అడ్డం పెట్టుకొని మనల్ని ఆపినా, కాంగ్రెస్ ఈ ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహ రాజు ప్రసాద్, జైన ఎంపిటిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రందెని మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు వేముల రాజేష్, యూత్ టౌన్ అధ్యక్షులు అప్పం తిరుపతి, ఆశెట్టి శ్రీనివాస్, స్తంభం కాడి గణేష్, పోచయ్య, ప్రశాంత్, గణేష్,శ్రీకాంత్, మహేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గన్నారు.







# కొనసాగుతున్న శివపురాణం

### అభిషేక ప్రియః శంభుః
### సాంబశివునికి ఫల రసాభిషేకం

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజా మంటలు):** జిల్లా కేంద్రంలోని శుభమస్థు గార్డెన్ లో పౌరాణికులు బ్రహ్మశ్రీ తిగుళ్ల, విశుశర్మ చే నడుస్తున్న శివపురాణం గురువారం నాలుగో రోజుకు చేరింది. పురాణం శ్రవనం చేయడానికి పట్టణం లోని అనేక ప్రాంతాల నుండి మహిళలు విశేష సంఖ్యలో రావడం కనిపిస్తుంది .రోజురోజుకు పురాణం వినడానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుంది. ప్రత్యేకంగా వేదిక ముందు శివలింగాన్ని అలంకరించి, భక్తులందరి చేత ఫల, పండ్ల రసాల తో శివునికి, అభిషేకాలు చేయించారు. కార్యక్రమ నిర్వహకులు ఊటూరి అశోక్ బాబు, రమాదేవి ,దంపతులు భక్తులకు పూటకో విధమైన అల్పాహారాన్ని అందిస్తున్నారు .విషశర్మ సుబ్రహ్మణ్య స్వామి జననం ,తారకాసుర సంవాదం,గణేష ఆవిర్భావం ,కదంబాసుర వధ, గణేశ వివాహం, త్రిపురాసుర తపస్సు, త్రిపురాసుర వరప్రధానం, త్రిపుర సంహారం, ఘట్టాలను హృదయాలకు హత్తుకునే విధంగా చెప్పారు. ఈనాటి కార్యక్రమంలో పురోహితులు, భరత్ శర్మ మహాదేవ శర్మ అన్విత్ శర్మ ,మరియు బట్టు సుధాకర్ , పాంపాటి రవీందర్, గుడికందుల శ్రీనివాస్ , తవుటు రామచంద్రం,దాస గోపాల్, శ్రీనివాస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## తెరుచుకున్న బద్రీనాథ్ ఆలయ తలుపులు

**డెహ్రాడూన్,ఏప్రిల్27,(ప్రజా మంటలు):** ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ఆలయాన్ని బుధవారం ఉదయం తెరిచారు. ఛార్‌ధామ్ యాత్రలో భాగమైన ఆ ఆలయంలో



నేటి నుంచి దర్శనాలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 7.10 నిమిషాలకు ఆలయాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి తెలిచారు.సుమారు 15 క్వింటాళ్ల బంతి పువ్వులతో ఆలయాన్ని డెకరేట్ చేశారు. ఆర్మీ బ్యాండ్, జై బద్రీ జయజయధ్వానాల మధ్య ఆలయాన్ని తెరిచారు. భారీ సంఖ్యలో భక్తులు దర్శనం కోసం క్యూ కట్టారు. దీంతో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం కానుంది.

## నిజామాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటోను ఢీకొన్న లారీ..ముగ్గురు మృతి

**నిజామాబాద్,ఏప్రిల్27,(ప్రజా మంటలు):** నిజామాబాద్ పట్టణ శివారులోని అర్సపల్లి బైపాస్‌రోడ్డు లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ నుంచి గురువారం సాయంత్రం రెంజల్ మండలం దూపల్లి వెళు_న్న ఆటోను ఎదురుగా వచ్చిన ఆశోక లే ల్యాండ్ వాహనం ఢీ కొట్టింది. ఈ





ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నుజ్జయిన మృతదేహాలతో ఘటనా స్థలం భయానకంగా మారింది. గాయపడిన వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. భవన నిర్మాణ పనులకు వెళ్లిన కూలీలు ఆటోలో ఉన్నట్లు తెలిసింది. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పంటదెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

### పలు ప్రాంతాల్లో బిజెపి నేతల పర్యటన

**జగిత్యాల,ఏప్రిల్27,(ప్రజా మంటలు):** జిల్లాలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను, మామిడి తోటలను సందర్శించిన బిజెపి



జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మోరేపల్లి సత్యనారాయణ రైతులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి , జగిత్యాల నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి , రాయికల్ మండల మాజీ ఎంపీపీ పడాల తిరుపతి , బీర్పూర్ మండల ప్రెసిడెంట్ మ్యాడ జనార్దన్‌తో పాటు ఇతర బిజెపి నేతలు ఆయా ప్రాంతాల్లో పర్యటించి పంటనష్టం వివరాలు సేకరించారు. రైతులతో మాట్లాడి నష్టం గురించి తెలుసుకున్నారు. అధికారులు వెంటనే వారికి అండగా నిలవాలని కోరారు.

## జూనియర్ పంచాయితీరాజ్ కార్యదర్శుల ర్యాలీ

### పోస్టులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

**నల్లగొండ,ఏప్రిల్27,(ప్రజా మంటలు):** నల్గొండలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ర్యాలీ చేపట్టారు. ఎన్జీ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ప్రొబిషన్ పిరియడ్ 3 సంవత్సరాలు ముగిసినా రెగ్యులరైజ్ చేస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పెంచిన మరో సంవత్సరం ప్రొబిషన్ కాలం కూడా ముగిసిందని సెక్రటరీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడి రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రేగులరైజేషన్ కోసం 9వేలు పైబడి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎదురు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లాలో 750 మంది పంచాయతీ జూనియర్ కార్యదర్శులు అర్హులుగా ఉన్నారని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలను రెగ్యులరైజ్ చేస్తే.. టీ.ఏ, డీ.ఏ అలవెన్స్ లతో కలిపి వారి శాలరీ 20 శాతం పెరగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాలుడి కిడ్నాప్ చేసి దొరికిపోయిన మహిళ

### కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు

**కరీంనగర్,ఏప్రిల్27,(ప్రజా మంటలు):** పట్టపగలే బాలుడిని ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించిన ఓ మహిళా అడ్డంగా బుక్కయింది. రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసి బ్యాగులో పెట్టుకుంది. ఆ తర్వాత ఆటోలో బ్యాగ్ ను తీసుకెళ్తుండగా .. తోటి ప్రయాణికులు అనుమానించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో రెండేళ్ల బాలుడిని ఓ మహిళ కిడ్నాప్ చేసింది. బ్యాగులో బాలున్ని పెట్టుకుని ఆటోలో తీసుకెళ్లేందుకు యత్నించింది. పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్ అనే వ్యక్తి.. బ్యాగ్ లో ఉన్న బాలుడిని గుర్తించి ఆమెను అడ్డుకున్నాడు. బాలుడిని ఎందుకు దొంగిలించావు అని మహిళను ప్రశ్నించాడు. అయితే బాలుడే తన వెంట వచ్చాడని నిందితురాలు బుకాయించింది. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించారు. ఆ మహిళపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గృహ నిర్బంధం

**జగిత్యాల ఏప్రిల్ 27 ( ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం లోని వెల్గటూర్ మండలం పాసిగాం లో ఇథనాల్ ప్రాజెక్ట్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండగా ప్రజలనుండి తీవ్ర వ్యతిరేకత వస్తున్న దృష్ట్యా ఆ గ్రామస్తులను కలేసేందుకు వెళ్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని జగిత్యాల పట్టణ



సిఐ రామచందర్ రావు అధ్వర్యంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మను కుమార్ ను ధర్మపురిలో సిఐ కోటేశ్వర్ అధ్వర్యంలో పోలిస్ లు హౌస్ అరెస్ట్ చేశారు. జగిత్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మైనారిటి సెల్ జిల్లా నాయకుడు మన్సూర్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు నేహల్ తదితరులను పోలీసులు జీవన్ రెడ్డి నివాసంలో గృహ నిర్బంధం చేశారు. రైతులకు మద్దతుగా పాశిగామ గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని గృహనిర్బంధం చేయగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల కాంగ్రెస్ నాయకులతో కలిసి జీవన్ రెడ్డి కి సంఘీభావం తెలిపారు. జీవన్ రెడ్డి కి సంఘీభావం తెలిపిన వారిలో అల్లూరి మహేందర్ రెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ, భజన్న, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రిజ్వాన్ తదితరులున్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు
## ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ధర్నా

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ జగిత్యాలలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆందోళన చేపట్టారు. జగిత్యాలలో నిర్వహించిన ఆందోళనలో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు



పాల్గొన్నారు. కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టరే ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అధనపు కలెక్టర్ బీఎస్ లతకు వినతి పత్రం అందజేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సందర్భంగా ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ.... రెగ్యులర్ పంచాయతీ సెక్రటరీలతో సమానంగా పని చేస్తున్నామని అయినా తమకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కెసిఆర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమాబద్ధీకరిస్తానని ప్రకటించారని కానీ ఇంకా అమలు కాలేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## జంబి గద్దె వద్ద అక్రమ నిర్మాణాలు
## చేపడితే కఠిన చర్యలు తప్పవు

**ఎం.ఆర్.ఓ. రాజేష్**

**కోరుట్ల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** పట్టణ శివారులోని సంగెం వాగు జంబి గద్దె వద్దగల సర్వే నెం (923) లో గల 50 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని



కొందరు ఈ భూమి పై చేస్తున్న దుష్ప్రచారాలు చేస్తున్నారని ఏవ్వరైనా మీ వద్దకు వచ్చి ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని చెబితే నమ్మవద్దని ఇక్కడ ఎటువంటి గుడిసెలు లేదా ఏదైనా కట్టడాలు నిర్మాణం చేపట్టిన, కబ్జాలు చేసినా చట్ట పరంగా వారిపై చర్యలు తీసుకొంటామని కోరట్ల ఎమ్మార్వో రాజేష్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## కొనుగోలు సెంటర్ల
## ఆకస్మిక తనిఖీ

**చిగురుమామిడి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ఐకేపీ చిగురుమామిడి కొనుగోలు కేంద్రంతో పాటు



సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుందరగిరి కొనుగోలు సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. జేసీ మాట్లాడుతూ.... రైతులు ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంకు నాణ్యత గల ధాన్యం తీస్కువచ్చి మద్దతు ధర రూ.2060 ఏ గ్రేడ్, 2040 కామన్ కు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ఎంఆర్ఓ ముబీన్ అహమ్మద్, సర్పంచ్ బి. లక్షన్, ఎంపీటీసీ తిరుపతి ఏపిఎం మట్టెల సంపత్, సీసీ డి. సత్యం, సొసైటీ సీఈఓ నరసయ్య రైతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏండ్లు గడుస్తున్నా ఎన్నికల హామీల జాడేది..?

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ చేస్తామని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఏండ్లు గడుస్తున్నా నేటికి అమలుకు నోచుకోలేదని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు, యువతకు మేలు చేయాలనే లక్ష్యంతో ప్రజాహిత దరఖాస్తుల సేకరణ ఉద్యమం చేపడుతున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జల స్వామి చెప్పారు. గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గజ్జల స్వామి మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫెస్టో అంటే ప్రజలు భగవద్గితలా భవిస్తారన్నారు. ఇలాంటి మ్యానిఫెస్టోలో గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల హామీలు ఏండ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోలేదన్నారు. ఎన్నికలు రాబోతున్నాయని ప్రభుత్వం హామీలు అమలు చేసేలా కనిపించడం లేదని స్వామి అన్నారు. అందుకే ఎన్నికల ప్రధాన హామీలైన రైతులకు లక్ష్య రూపాయల రుణమాఫీ, విద్యావంతులైన యువతకు నెలకు మూడువేల పదహారు రూపాయలను నిరుద్యోగ భృతిగా ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతిపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి రైతాంగాన్ని, నిరుద్యోగ యువతను జాగృత పరచడానికి ప్రజాహిత కార్యక్రమాన్ని చేపడుతున్నామని గజ్జల స్వామి అన్నారు. ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలోని రైతులు, యువతను చైతన్యపరిచే కార్యక్రమాన్ని చేపడుతున్నామని వివిధ ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని స్వామి కోరారు. ఈ ప్రజాహిత కార్యక్రమం ద్వారా రైతులు, నిరుద్యోగ యువత నుంచి పెద్దఎత్తున దరఖాస్తులను సేకరించి మండల అధికారులకు, జిల్లా కలెక్టర్ కు, ముఖ్యమంత్రికి, రాష్ట్ర గవర్నర్ కు అందజేస్తామని గజ్జల స్వామి చెప్పారు. రాష్ట్రంలో నేడు ఎమర్జెన్సీని పోలిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఒక ప్రాజెక్టును చేపడితే దాని ద్వారా వచ్చే లాభాన్ని ప్రజలకు వివరించాలని, అవగాహన కల్పించాలని ప్రభుత్వం అలాకాకుండా నిర్బంధాలను కొనసాగిస్తోందన్నారు. అందులో భాగమే ఎమ్మెల్సీ జీవన్




రెడ్డి, జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల గృహ నిర్బంధమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాహిత దరఖాస్తుల సేకరణ ఉద్యమంతో రైతులకు, యువతకు మేలుజరుగుతుందని ధర్మపురి నియోజకవర్గంలో చేపట్టే ఈ దరఖాస్తుల సేకరణలో రైతులు, యువత పెద్దఎత్తున పాల్గొని తమ దరఖాస్తులను సమర్పించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజ్జల స్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్టీయుసి ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్మడి కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగ లక్ష్మీపతి గౌడ్, కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, ముదిరాజ్ మహాసభ యువజన అధ్యక్షులు కొమురయ్యలు ఉన్నారు.

# నల్ల రిబ్బన్లు ధరించి నిరసన, రాస్తారోకో

**మెట్ పల్లి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం పాసిగామ గ్రామంలో ప్రభుత్వం తలపెట్టిన రసాయన పరిశ్రమను విరమించాలని కోరుతూ రైతులకు మద్దతుగా పాసిగామ గ్రామానికి వెళుతున్న మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని గృహ నిర్బంధం చేసిన పోలీసులు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ నేడు మెట్ పల్లి పట్టణంలోని ప్రధాన రహదారిపై సుప్రీంకోర్టు అడ్వకేట్ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలుపుతూ రాస్తారోకో జరిపారు. పార్టీ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ.... ప్రజల పరిరక్షణ కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని అరెస్టు చేయడము అ ప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పాసిగామా గ్రామం తో పాటు ఇక్కడ మెట్ పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఇతనల్ ఫ్యాక్టరీని కూడా మేము ముందు నుంచి వ్యతిరేకిస్తున్నామని, ఇలాంటి రసాయన పరిశ్రమల వల్ల వ్యవసాయ భూములు సారవంతం కోల్పోవడమే గాక భూగర్భ జలాలు కలుషితమై సమీప గ్రామాల ప్రజలు సైతం దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, అటు పాసిగామ గ్రామంలోనూ, ఇటు మెట్ పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామంలో ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా నిర్మించ తలపెట్టిన రసాయన పరిశ్రమలను తక్షణమే రద్దు చేయాలని లేనిచో ప్రజలందరూ



కలిసి రోడ్లపైకి వచ్చి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమిరెడ్డి విజయ ఆజాద్, రైతు సంఘం నాయకులు అల్లూరి లింగారెడ్డి, ముసుకు శంకర్ రెడ్డి, కటకం గంగారెడ్డి, అంబటి హనుమన్ల రెడ్డి, భీమన్న లతోపాటు పార్టీ నాయకులు న్యాయవాది సురభి అశోక్, ఎండి రైసొద్దీన్, కాజా అజీమ్ ఎండి రజాక్, బర్ల వంశీ, గోనె ప్రసాద్, మోసిన్, షేర్ భరత్, గడప విమల్, గణేష్, పొట్టగోపి, ఖలీద్ కంతి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- **అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. గురువారం లింగాల గణపురం మండలం కుందారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ నిబంధన ప్రకారము



తేమశాతం చూసి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆన్లైన్ ప్రోక్రూట్మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో వివరాలు నమోదు చేయాలన్నారు, మళ్లీ వడగండ్ల వాన రానున్న నేపథ్యంలో కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని రైతులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి రిజిస్టర్లో నమోదు చేసిన ఆయన తనిఖీ చేశారు, అనంతరం నేలపోగుల గ్రామంలో నర్సరీ తనిఖీ చేశారు గ్రామంలో పారిశుద్ధ్యం పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు సగ్రిగేషన్ షెడ్డు క్రమం తప్పకుండా నిర్వహించాలని గ్రామస్థాయిలో నిర్వహించబడే అన్ని పనులు సమయానుకూలంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి రామిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిని ఏం.రోజా రాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డిసిఓ కిరణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

**మన ఊరు- మనబడి పనులను వెంటనే పూర్తి చేయాలి:**

మన ఊరు – మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి, పంచాయతీరాజ్, ఆర్అండ్బి ఇరిగేషన్, ఈఈ సంబంధిత విభాగాల సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన వివిధ పనులు కాంపౌండ్ వాల్స్, క్లాస్ రూమ్ నిర్మాణం, పెయింటింగ్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, బ్లాక్ బోర్డ్స్, గార్డెనింగ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, తదితర 12 రకాల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు సాగించుటకు ఈ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నీ పాఠశాలలో జరుగుతున్న సివిల్ వర్కులు పనులను వెంటవెంటనే పూర్తి చేయుటకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను ప్రతిరోజు పరిశీలించాలని అట్టి నివేదికలు తనకు సమర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, హుస్సేన్, పల్లం రాజు, మన ఊరు మన బడి ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా మృతి చెందిన కొత్తపల్లి అశోక్

**కోరుట్ల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** పట్టణంలోని రాంనగర్ కాలనీలో నివాసముంటున్న కొత్తపల్లి అశోక్ (35) అనే యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన గురువారం కోరుట్లలో కలకలం రేపింది. స్థానికులు



తెలిపిన వివరాల ప్రకారం కొత్తపెల్లి అశోక్ అనే యువకుడు గత కొన్ని రోజులుగా తన భార్య తనతో ఉండడం లేదని మద్యం కు బానిసై ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఇంట్లో ఒక్కడే ఉండేవాడిని సుమారు మూడు, నాలుగు రోజుల క్రితం చనిపోయి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మృతుని భార్య నాగరాణి ని వివరాలు అడగగా తన భర్త అశోక్ ప్రతిరోజు మద్యం మత్తులో మమ్మల్ని పిల్లల్ని కొట్టేవాడని పెట్టే భర్త పెట్టె బాధలు తాళ లేక తన తల్లిగారింటికి వెళ్ళిపోయాను అని బోరున విలపిస్తూ తెలిపింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తొలి తెలుగు దివ్వె వ్యవస్థాపక అధ్యక్షులు
## పీ.వీ.ఎల్.ఎన్. రాజు కు సన్మానం

**సికింద్రాబాద్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు, తొలి తెలుగు దివ్వె (తెలుగు మూలాల అధ్యయన సంఘం) వ్యవస్థాపక అధ్యక్షులు పీ.వీ.ఎల్.ఎన్. రాజు ను ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ముదిరాజ్ యువత ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో పొట్లకాయల మాట్లాడుతూ.... పీ.వీ.ఎల్.ఎన్. రాజు



ముదిరాజ్ ల ఐక్యతకు, వారి సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ముదిరాజ్ కులాల గ్రూప్ రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులుగా, విశ్రాంత సహాయ వాణిజ్య పన్నుల అధికారిగా సేవలు అందించారన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు
## భరోసా ఇచ్చిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులను పరామర్శించి భరోసా ఇచ్చిన హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి వారితోపాటు ఎల్కతుర్తి మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ.... అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు ఇంత నష్టపోతున్న పట్టించుకోకుండా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.



ఎల్కతుర్తి మండల సూరారం, దండేపల్లి గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన వరి పంటను పరిశీలిస్తున్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి. పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు కుడతాడి చిరంజీవి, ఉపాధ్యక్షుడు పల్లెపాటి మధుకర్, జనగాని కృష్ణయ్య, శ్రీపతి మధుకర్ గౌడ్, శ్రీవర్ధన్ బిట్ల లింగయ్య, నార్ల గిరి వెంకటేష్, అంచనగిరి వెంకటరమణ, అల్లి కుమార్, వంగ రవి, శంకర్, రైతులు తదితరులు

# పంట నష్టంపై సమగ్ర నివేదిక తయారు చేస్తున్నవ్యవసాయ శాఖ అధికారులు

- **వరి పంటను పరిశీలిస్తున్న ఏఈఓ సతీష్ రెడ్డి**

**హుజురాబాద్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల సమగ్ర వివరాలను క్షేత్ర పర్యటన ద్వారా నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఏఈఓ సతీష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ లోని రంగనాయకుల గుట్ట, చాకలిగుట్ట, గుండ్ల చెరువు క్రింది ప్రాంతంలో ఉన్న వరి పొలాలను సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకొని వారి దగ్గర నుండి వివరాలను అడిగి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తిలో పాత కేస్‌లో వ్యక్తికి నాన్ బైలేబుల్ కేస్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** 2016 సంవత్సరంలో కొత్తూరి సురేష్ తండ్రి లచ్చయ్య, భూపాలపట్నం గ్రామవాసి చొప్పదండి మండల్ అను



అతనిపై చీటింగ్ కేసు నమోదు కాగా కోర్టుకు హాజరుకానందున కోర్టు మంజూరు చేసిన ఎన్‌బిడబల్యూ పై తేదీ 27-4-2023 ఎల్కతుర్తి పోలీస్ కొత్తూరి సురేష్ ని పట్టుకొని కోర్టులో హాజరు పరచడం అయినది.

## మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటు హర్షనీయం

**సీఎం కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** మద్దతు ధర లేక అల్లాడుతున్న మొక్కజొన్న రైతులను ఆదుకొని పంటకు మద్దతు ధర కల్పించేందుకు సీఎం కేసీఆర్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంట కోతల ప్రారంభంలో 2500/- రూపాయలు పలికిన మద్దతూ ధర, రాను రాను 1600/- పడిపోవడం జరిగిందన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు, ఆదుకోవాలనే తలంపుతో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, రూ. 1962/- మద్దతు ధర కల్పనతో మొక్కజొన్న కొనుగోలు చేయాలనీ ఆదేశాలు జారీ చేయడం హర్షనీయం అన్నారు. రైతులకు ఎల్లవేళలా అండగా నిలుస్తూ, రైతు సంక్షేమం, అభివృద్దే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతున్న రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ కి, రైతు పక్షపాతి ప్రభుత్వం అయిన తెలంగాణా ప్రభుత్వానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జగిత్యాల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్ణయం తో 6.50 లక్షల ఎకరాలలో పండించిన మొక్కజొన్న రైతులకు ప్రయోజనం కలగనుంది.



## దేవన్ పెంటయ్య 2వ వర్ధంతి అన్నదానం, పండ్ల పంపిణీ

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని రాజ రాజేశ్వరి అనాధాశ్రమంలో దేవన్ పెంటయ్య 2వ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కదారి ప్రవీణ్



మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయడం చాలా తృప్తిగా ఉందన్నారు. చేరదీసిన ఆశ్రమ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సేవ చేసేందుకు ప్రేరణ కల్పిస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్ సంస్థ సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దేవన్ నర్సింగరావు, దేవన్ సత్యం, బాలమణి, పద్మ, శారద, జోగు భాస్కర్, రంజిత్, జోగు ఉదయ్, శివ, గుజ్జుల నాలిన్, రోహిత్, సాయి మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.కె. స్కూల్లో సమ్మర్ క్యాంప్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ ఎస్.ఆర్.కె. స్కూల్లో పిల్లలకు వేసవి సెలవులలో చక్కటి క్యాంపు నిర్వహించబోతున్నట్లు ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ క్యాంపులో మార్షల్ ఆర్ట్స్, చేస్, హ్యాండ్ రైటింగ్,







డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డాన్స్, అబాకస్, సోషల్ కమ్యూనికేషన్ స్కిల్స్ లపై నిష్ణాతులైన ట్రైనర్స్ ట్రైనింగ్ ఇవ్వనున్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు, ఇతర విషయాల్లోనూ నైపుణ్యం తెచ్చుకునేలా ఈ క్యాంప్ దోహదపడుతుందన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ మే 1 నుండి మే 30 వరకు, 30 రోజులపాటు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో చేరేవారు రిజిస్ట్రేషన్ కొరకు 9391474797, 89198028 98 సంప్రదించగలరని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 30 వ, తేదీ చివరి రోజు వరకు చేసుకోవచ్చని తెలిపారు.

## డీఈఓను విధుల నుంచి తప్పించి సమగ్ర విచారణ చేపట్టాలి

- **అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన ఎస్.టి.యు. జగిత్యాల జిల్లా శాఖ**

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** విధుల పట్ల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం, నిబంధనలు అతిక్రమించి పలు అక్రమ ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న డిఈఓ జగన్ మోహన్ రెడ్డి ని విధుల నుంచి తప్పించి ఆయనపై వచ్చి న ఆరోపణలపై లోతైన విచారణ చేపట్టాలని కోరుతు ఎస్టియూ నాయకులు అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. 20 సంవత్సరాలు అనధికారిక సెలవు పై విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన ఉపాధ్యాయుడికి తిరిగి పోస్టింగ్ ఇవ్వడం, గతంలో 10 సంవత్సరాలు జగిత్యాల డివిజన్ ఉప విద్యాధికారిగా (డిప్యూటీ ఈవో) పనిచేసి, గత నాలుగు సంవత్సరాలుగా డీఈవోగా పనిచేస్తున్న ఇదే జగన్మోహన్ రెడ్డి బాధ్యతల పర్యవేక్షణ లోపంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాం..సాధారణంగా సిసిఏ నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరాల పైబడి అనధికారిక సెలవుపై వెళ్తే ఉద్యోగిని పలు నోటీసులు జారీ చేసి టెర్మినేట్ చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నా వాటిని అమలు చేయకుండా ఇన్ని సంవత్సరాలు తాత్సారం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో నిగ్గు తేల్చాలి. అసలు సదరు ఉపాధ్యాయుడు జిల్లా విద్యాశాఖ కు ఏమని అర్జీ చేసుకున్నాడు..? ఉన్నతాధికారులకు డిఇఓ ఏమని కోరుతూ ఫైల్ పుటప్ చేశారు.? విద్యాశాఖ ఉన్నతాధికారులు తిరిగి ఈ విషయం పై డీఈఓ కి ఏమని ఉత్తర్వులు ఇచ్చారు? తదితర అన్నీ విషయాలు అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉంది. పై ఉత్తర్వులు సక్రమమైతే ఇదే తరహాలో లీవ్ పై వెళ్లిన అందరికీ తిరిగి నియామకపు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. నూతన ప్రైవేటు పాఠశాలలు తెరవడం, గుర్తింపు, వాటి రెన్యువల్ నిమిత్తం తన కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న ఒక ప్రత్యేక ప్రభుత్వ ఉద్యోగి ద్వారా డిఇఓ తీవ్రంగా తమను వేధిస్తున్నారని పలు ఆరోపణలు, ఫిర్యాదులు మా యూనియన్ దృష్టికి వచ్చాయి. ఐదు సంవత్సరాల వరకు రెన్యువల్ ఉత్తర్వులు ఉన్నప్పటికీ మధ్యలోనే వాటి కాలవ్యవధి ముగియకముందే తిరిగి ఉత్తర్వులను 10 సంవత్సరాల వరకు ఇస్తూ పలు అక్రమ ఉత్తర్వులకు పాల్పడ్డట్టు, ఎస్సెస్సి పరీక్షల సందర్భంగా విద్యార్థికి వంద రూపాయలు చొప్పున లేదా స్కూల్ కి ఇంత మొత్తం ఇవ్వాల్సిందే అని హింసిస్తున్నారు అని ప్రైవేటు యజమాన్యాలు తమకు గోడు వెళ్లబోసుకున్నందున ఈ విషయమై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఎస్ఎస్‌సి 2023 పరీక్ష విధుల్లో భాగంగా సిఎస్ డివోలుగా సీనియార్టీ పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా డ్యూటీలు కేటాయించడంతో సదరు ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు..ఇటీవలి ఎస్ఎస్సి 2023 పరీక్షల సమయంలో పర్యవేక్షణ విధుల్లో భాగంగా కోరుట్లలోని కేరళ హై స్కూల్ పరీక్ష సెంటర్ సందర్శించినప్పుడు 'చూసి రాస్తున్నారు' అనే కొంచెం అనుమానంతో ఎలాంటి చిట్టీల సాక్ష్యాధారాలు దొరకకున్నా ఆ ఇద్దరు విద్యార్థులకు నిబంధనలకు విరుద్ధంగా అదనపు సమాధాన పత్రాలు ఇచ్చి తిరిగి తన సమక్షంలోనే జవాబులు రాయాల్సిందేనని పట్టుబట్టి సదరు విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి వారి అమూల్యమైన పరీక్ష సమయాన్ని వృథా చేయడం ముమ్మాటికి విద్యార్థుల హక్కుల ఉల్లంఘననే... ఇంతటితో ఆగకుండా మాల్ ప్రాక్టీస్ నిబంధనలకు విరుద్ధంగా ఆ ఇద్దరు విద్యార్థులను డిబార్ చేసి వారి భవిష్యత్తును అంధకారం చేసిన డిఈఓ పై ప్రత్యేక విచారణ చేపట్టాలి..అసలు ఏమాత్రం పాఠశాల విద్యాశాఖకు సంబంధంలేని డైట్ లో ఒక జూనియర్ లెక్టరర్ గా పనిచేస్తున్న అధ్యాపకునికి జిల్లా విద్యాశాఖ అధికారి గా అదనపు బాధ్యతలు కట్టబెట్టచ్చా? అలా అయితే ఎన్ని సంవత్సరాలు కొనసాగించవచ్చు? కేవలం ఇద్దరు అధ్యాపకులతో నడుస్తున్న కరీంనగర్ డైట్ లో ఇతని సేవలు అవసరం లేదా? గత



15 సంవత్సారాలుగా ఉప విద్యాధికారి గా , జిల్లా విద్యాధికారి గా పనిచేస్తూ అదనపు బాధ్యతలలో మునిగి తేలుతున్నారు..అసలు... పూర్తి అదనపు బాధ్యతల ఉద్దేశం ప్రతీ రోజూ తన మాతృ సంస్థ అయిన అటు డైట్ లెక్చరర్ గా శిక్షకులకు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయులను చేస్తూ ఇటు జిల్లా విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తించాలి... కానీ దీనికి విరుద్ధంగా గతంలో పెద్దపెల్లి జిల్లా, ప్రస్తుతం జగిత్యాల జిల్లా విద్యాధికారిగా ఎన్ని సంవత్సరాలు ఇదే పోస్టులో కొనసాగుతారు?.. డైట్ లెక్చరర్ల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ఇదే వ్యక్తిని విద్యాధికారిగా కొనసాగించడం వెనుక మతలబు ఏమిటో..?వెంటనే రెగ్యులర్ డిఇఓ ను నియమించాలని కోరుతున్నాం అన్నారు. పలు అక్రమాలకు పాల్పడుతూ పలు అవినీతి ఆరోపణలు ఉన్న డీఈఓ ను విధుల నుండి వెంటనే తప్పించి లోతైన విచారణ చేపడితేనే పూర్తి పారదర్శకంగా ఉంటుందని లేకపోతే సాక్ష్యాలను, తదితర ఫైళ్ళను తారుమారు చేసే అవకాశం ఉందని స్టేట్ టీచర్స్ యూనియన్, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరి కిరణ్, మచ్చ శంకర్ కోరుతున్నామన్నారు.

## భగీరథ మహర్షి జయంతి వేడుకలు

- **పాల్గొన్న అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, మంద మకరంద**

**జగిత్యాల ఏప్రిల్ 27(ప్రజామంటలు):** స్వయంకృషితో తన పూర్వీకుల పాపనివృత్తికై కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహానుభావుడు భగీరథ మహర్షి అని అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, మంద మకరంద అన్నారు. గురువారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలో భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ తమ పూర్వీకుల విమోచనకై కఠోరమైన దీక్షతో శివుని తల పై ఉండే గంగమ్మను దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు. చారిత్రక పురుషుల, సంఘ సంస్కర్తల, మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప సంప్రదాయని, ఆయా వర్గాలకు ఆత్మగౌరవ సూచిక అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దిక్సూచిగా నిలువడం గర్వకారణమన్నారు. ప్రజల జీవవ ప్రమాణాల మెరుగుదలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికాబద్ధంగా బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయిబాబా, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున,



కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, బిసి సంఘాల నాయకులు హరి అశోక్ కుమార్, మునిపట్ల లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం

**హుస్నాబాద్ 27 ఏప్రిల్ (ప్రజామంటలు):** బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, హుస్నాబాద్ తహశీల్దార్ కి మాజీ హౌస్ ఫేడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హుస్నాబాద్ నియోజకవర్గంలో గత 3,4 రోజులుగా కురిసిన అకాల వర్షాలకు వరి పంట నేల వాలి, ధాన్యం తడిసి, తీవ్రంగా రైతులు నష్టపోవడం జరిగింది. రైతులు, కౌలు రైతులు దాదాపు రూ. 50 వేల నుంచి 1 లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఈ వర్షాలకు దెబ్బతినడంతో రైతులు తీవ్ర బాధలు పడుతున్నారు అని నష్టపోయిన ప్రతి రైతుకు రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని, అలాగే మార్కుఫేడ్ వారు మక్కల కోనుగోలు ప్రారంభించకపోవడంతో దళారులు రైతులను మభ్యపెట్టి తక్కువ ధరకే కోనుగోలు చేస్తున్నారని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్



మ్యాదరబోయిన వేణు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య సంపత్ నాయక్, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీలోకి గుండేటి సతీష్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ లోకి హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు హనుమకొండ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గుండేటి సతీష్ (తండ్రి దేవరాజం) ను యువజన విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నాను. తక్షణమే ఈ నియామకం అమలులోకి వస్తుంది జాతీయ చేనేత ఐక్య వేదిక ద్వారా కార్మికుల పరిరక్షణ కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తారని ఆశిస్తూ మీకు హృదయ పూర్వక అభినందనలు. నాపై నమ్మకంతో జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పదవి బాధ్యత ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అన్న కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అలాగే పద్మశాలి కుల బాంధవులకు నా కృతజ్ఞతలు చేనేత కార్మికుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని గుండేటి సతీష్ తెలిపారు.



## అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సలహాలు

**మహాదేవపూర్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ భూపాలపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో పి. నారాయణ బాబు, ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి చేత అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది. ఈ క్లినిక్ లో రైతు సమస్యలు పరిష్కారం కోసం భూ సమస్యలు వ్యవసాయ రంగానికి సంబంధించిన నకిలీ విత్తనాలు




పురుగుమందుల సమస్యలు అధిక ధరలకు విక్రయాలు పంట నష్టం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మార్కెట్లో పంట అమ్మడానికి ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు న్యాయపరమైన సూచనలు ఉచితంగా పొందవచ్చు అని తెలియజేశారు. క్లినిక్ కోసం పారా లీగల్ వాలెంటర్స్ ని నియమించడం జరుగుతుంది. వారు రైతుల యొక్క సమస్యను దరఖాస్తు రూపంలో సేకరించి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె. జయరాం రెడ్డి సీనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, ప్రిన్సిపల్ జూనియర్, సివిల్ జడ్జి ఎం. విజయ భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి ఏదులాపురం శ్రీనివాస్, ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ పడాల ఆనందరావు జనరల్ సెక్రెటరీ బార్ అసోసియేషన్ సీఐ కిరణ్ ఎంపీపీ బి. రాణి బాయ్ జడ్పిటిసి గుడాల అరుణ రైతుబంధు కోఆర్డినేటర్ బండం లక్ష్మారెడ్డి సర్పంచ్ శ్రీపతి బాపు ఎస్సై రాజకుమార్ ఎం. ప్రభావతి మండల వ్యవసాయ అధికారి వివిధ శాఖ అధికారులు, మండల అడ్వకేట్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై రాజేష్


**చిగురుమామిడి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లోని మోడల్ స్కూల్ వద్ద ఎస్సై సామల రాజేష్ తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి



వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి రోజు వెహికల్ చెకింగ్ నిర్వహిస్తున్నామని, అందులో భాగముగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టుచున్నామని తెలియపరచినారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దానితో వారికి మరియు ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగటం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని కావున మైనర్ కు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్ కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సామల రాజేష్ తో పాటు వారి సిబ్బంది ఏ ఎస్సై తిరుపతి మరియు ఎం.డీ. పాషా శ్రీనివాస్ సమ్మయ్య బిక్షపతి పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జగిత్యాల్ బిజెపి పక్షాన స్థానిక తహసీల్ ఆఫీసులో తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ.... పెద్ద ఎత్తున వారి ధాన్యం తడిసింది అలాగే మామిడి నేలరాలింది. మామిడి రైతులకు కూడా గిట్టుబాటు ధర రావడం లేదు, వీటన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం




వెంటనే నష్టపరిహారంగా మామిడి పంటకి ఎకరానికి 80,000 వరి పంటకి ఎకరానికి 20,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మదన్ మోహన్ , జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, జగిత్యాల మండల అధ్యక్షులు నలువల తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ముద్రం రాము, జగిత్యాల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, యువ మోర్చా అధ్యక్షులు హలో రవితేజ, దళిత మోర్చా మండల అధ్యక్షుడు తరాల మహేష్, తాటి పెల్లి ఎంపీటీసీ పూదారి శ్రీనివాస్, పవన్ సింగ్, సుంకటి దశరథ రెడ్డి, కొక్కు గణేష్, మెరుగు ఉమేష్, పూరెళ్ళ ప్రశాంత్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రభాస్,సుకుమార్ కాంబో

### అభిమానులకు పండగే


'రంగస్థలం', 'పుష్ప' సినిమాల సక్సెస్‌తో సుకుమార్ ప్యాన్ ఇండియా డైరెక్టర్స్ జాబితాలో చేరారు. ప్రభాస్, సుకుమార్ ..ఈ ఇద్దరి కాంబోలో సినిమా అంటనే అభిమానులు గాల్లో తేలిపోతుంటారు. ఆ సినిమా రేంజ్ వేరుగా ఉంటుంది. ప్రభాస్ కూడా సుకుమార్‌తో ఓ సినిమా చేయాలనుందని ఎన్నో సందర్భాల్లో చెప్పారు. ఇద్దరికీ ఓ సినిమా కమిట్‌మెంట్ కూడా ఉంది. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా రావాలి కానీ ఎవరి బిజీతో వాళ్ళు ఉండడం వల్ల డిలే అయింది. త్వరలోనే ఈ కాంబినేషన్ సెట్ అవ్వబోతుందంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'పుష్ప 2' తర్వాత సుకుమార్ విజయ్ దేవరకొండతో ఓ సినిమా చేయాలి. ఈ చిత్రాన్ని ప్రకటించారు కానీ.. దానికి సంబంధించి ఇప్పటి దాకా ఎలాంటి అప్‌డేట్ లేదు. ఆ సినిమా కాస్త అటు ఇటు అయితే సుకుమార్‌కు లైన్ క్లియర్ అయినట్లే అనీ, ఆ గ్యాప్‌లో ప్రభాస్ - సుక్కూ కాంబోకు సెట్ అయ్యే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. లవ్‌స్టోరీని తెరకెక్కించడంలో సుక్కూ మాస్టర్. ఇప్పటికే ప్రభాస్ కోసం ఓ పర్‌ఫెక్ట్ స్టోరీ లైన్ సిద్ధం చేశారట. ఈ సారి ఓ పీరియాడికల్ స్టోరీ సిద్ధం, రజాకార్ల ఉద్యమ నేపథ్యంలో సాగే కథ ఇదని తెలుస్తోంది. ప్రభాస్ ఇప్పటికే కథ విన్నారట. పుష్ప - పుష్ప -2 సినిమాకు మధ్య గ్యాప్‌లో సుకుమార్ ఈ కథపై వర్క్ చేసినట్టు తెలిసింది. పుష్ప -2 పూర్తయ్యాక కాస్త విరామం తీసుకుని పూర్తి స్థాయిలో ఈ కథ సిద్ధం చేయాలని సుకుమార్ భావిస్తున్నారట. ప్రభాస్ కూడా ప్రస్తుతం బిజీగా ఉన్నారు. 'సలార్', ఆదిపురుష్, ప్రాజెక్ట్ కె, మారుతితో కమిట్ అయిన చిత్రాలు సెట్స్ మీదున్నాయి. అలాగే సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్', మైత్రీ సంస్థలో సిద్దార్థ్ ఆనంద్‌తో ఓ సినిమాలు ప్రకటించి ఉన్నాయి. ఇవన్నీ ఓ దారికి వస్తే కానీ ప్రభాస్‌కు, సుక్కూకు లెక్క కుదురుతుంది.. లైన్ క్లియర్ అవుతుంది.

# పవర్‌ఫుల్ డైలాగ్‌లతో ఎన్టీఆర్ 30

ఎన్టీఆర్ సినిమాల్లో హై వోల్టేజ్ సీన్స్, పవర్ ఫుల్ డైలాగ్స్ ఉండేలా ప్లాన్ చేసుకుంటారు మేకర్స్. ఇక ఎన్టీఆర్ హీరోగా వస్తున్న ఎన్టీఆర్ 30 మూవీలోనూ మరోసారి అదే సీన్ రిపీట్ కానుంది. ప్రస్తుతం ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్




కొరటాలతో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో కూడా పవర్ ఫుల్ సీన్స్ తో పాటు, అదిరిపోయే డైలాగ్స్ ఉండనున్నాయట. ఇక తాజాగా ఈ సినిమా నుండి ఒక డైలాగ్ లీక్ అయ్యింది. ప్రస్తుతం ఈ డైలాగ్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. అదేంటంటే.. 'యుద్ధం తథ్యం అయితే కత్తి కన్నీళ్లు పెట్టినా కనికరించను' అంటూ తారక్ పలికే ఈ డైలాగ్ బయటకు వచ్చింది. జస్ట్ డైలాగే ఈ రేంజ్ లో ఉందంటే.. ఆ డైలాగ్ ని ఎన్టీఆర్ నోటి వెంట వింటే రోమాలు నిక్కబొడుచుకోవడం ఖాయం అంటున్నారు నెటిజన్స్. మరి.. ఈ డైలాగ్ సినిమాలో ఏ సందర్భంలో వస్తుందో... అది ఎంత పవర్ ఫుల్ గా ఉండబోతుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.




# పుష్ప-2 సెట్‌లో తారక్ సందడి

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ పుష్ప సెట్ లో తారక్ సందడి చేసాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో శెరవేగంగా జరుగుతోంది. గత రెండు రోజులుగా విరామం లేకుండా జరుగుతున్న షూటింగ్ కి చిన్న బ్రేక్ ఇచ్చాడు సుకుమార్. దీంతో.. చిత్ర యూనిట్ ని కలవడానికి పుష్ప సెట్స్ లో అడుగుపెట్టాడు ఎన్టీఆర్. ఆ రేర్ సీన్ ని అక్కడ ఉన్న యూనిట్ సభ్యుల్లో ఒకరు క్లిక్ మనిపించి సోషల్ మీడియాలో అప÷-లోడ్ చేసాడు. అంతే.. ఆ పిక్ కాస్తా క్షణాల్లో వైరల్ గా మారింది. ఇక బన్నీ, తారక్ మధ్య స్నేహం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. ఇద్దరు బావా.. బావా పిలుచుకుంటారు. ఇక ఈ ఫోటో చూసిన ఈ హీరోల అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ఎన్టీఆర్ సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నాడు. ఈ మధ్యే షూటింగ్ ప్రారంభమైన ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది.

# ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్

- ప్రశ్నపత్రాన్ని విడుదల చేసిన సి.ఐ. బొల్లం రమేష్

**హుజురాబాద్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ కాకతీయ జూనియర్ కాలేజ్ లో మోడల్ ఎంసెట్ ఆఫ్ లైన్ పరీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్ హాజరై ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఇలాంటి మోడల్ పరీక్ష నిర్వహించడం అభినందనీయం అలాగే ఇలాంటి పోటీ పరీక్షలు ఎన్నో నిర్వహించాలని విద్యార్థులు కష్టపడి ఇలాంటి పోటీ పరీక్షలు రాస్తూ వారి అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని సాంకేతిక విద్య శాశ్వత విద్య ముందుండాలని తెలిపారు. అలాగే హుజురాబాద్ మండల కేంద్రంలో విద్యారంగం పైన విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టితో విద్యార్థి సంఘం ఇలాంటి కార్యక్రమాలు చొరవ తీసుకొని నిర్వహించడం గర్వించదగిన విషయమని హుజురాబాద్ మండల కమిటీ మరియు జిల్లా ఉపాధ్యక్షులు అభిలాష్ ను సిఐ రమేష్ అభినందిచారు. అనంతరం హుజురాబాద్ కాకతీయ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ మారబోయిన వేణుమాధవ్ మాట్లాడుతూ మోడల్ ఎంసెట్ మా కళాశాలలో నిర్వహించడం అభినందనీయం ఇలాంటి పోటీ పరీక్షలు మా కళాశాలలో



నిర్వహించడం మా విద్యార్థులకు మంచి స్ఫూర్తి ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పొడిషెట్టి అభిలాష్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, డైరెక్టర్స్ రాజేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# హరి ఆశోక్ కుమార్‌కు తెలంగాణ ఉద్యమ అవార్డు

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమ కారులకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పెద్దపీట వేసిన విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గుర్తు చేశారు.మంగళవారం రాత్రి వరకు కొనసాగిన బీఆర్ ఎస్ జగిత్యాల నియోజకవర్గ ప్లీనరీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులను, జగిత్యాల నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులను, బీ.ఆర్.ఎస్. పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతలు సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన తొలి,మలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న, అరెస్టులకు గురై, జైలుకు గురయిన వెరవక ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన 1969 తెలంగాణ విద్యార్థి నాయకుడు,టీ బీసీ జేఏసీ అధ్యక్షుడు, సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఎమ్మెల్యే,జడ్పీ చైర్మన్ లు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఉద్యమంలో పాల్గొన్న వారికీ, బీ.ఆర్.ఎస్. పార్టీకి సేవలందిస్తున్న అందరికీ తగిన గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ చారిత్రక అవసరాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు గుర్తిస్తున్నారని,మహా రాష్ట్రలో కేసీఆర్ కు బ్రహ్మ రథం పట్టిన తీరును వివరిస్తూ, త్వరలోనే దేశమంతా అదే తీరు కన్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల




మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ కారులు పాల్గొన్నారు.

# తూకంలో అధిక కోత లేకుండా కొనుగోలు చేయాలి

**సైదాపూర్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లోని వె-సైదాపూర్ ఎగ్లాస్పూర్ సోమారం మూడు గ్రామాలలో సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మ రెడ్డి రాజిరెడ్డి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్ గురువారం ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చే టైం లో వడగండ్ల వాన రైతులకు కన్నీరే మిగిల్చింది. అట్టహాసంగా కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేసి రోజులు గడుస్తున్నా తడిసి మొల్కలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. రైతులు ఆరబోసిన వడ్లు మ్యాచ్చర్ వచ్చిన దాన్యం కూడా తూకం పెట్టకపోవడం వలన తడిసి మొల్కలు వస్తున్నాయని వీటిని ఎప్పటికప్పుడు తూకం వేయాలని ఈ సమయంలో రైతులకు బార్దన్ తో పాటు తాడిపత్రి అందుబాటులో కి తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని తూకంలో వడ్ల పేరుతో 40 కిలోల బ్యాక్ 42 కిలోలు పెడుతున్నారని దీనిని ప్రభుత్వం గానీ ఐకెపి సెంటర్ల అధికారులు తూకంలో



మోసాన్ని అరికట్టలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందువూరి తిరుపతి రెడ్డి గంగిల్ల రాంరెడ్డి చెల్లెల బాల్ రెడ్డి పాల్గొన్నారు.


# బాధిత కుటుంబానికి రూ. 33,701 ఆర్థిక సహాయం


**మల్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** మల్యాల మండల కేంద్ర%శీ%లోని బీసీ కాలనీకి చెందిన ఐతరవేణి రమేష్ ఇటీవల వడదెబ్బ కారణంగా మృతి చెందగా,బి సి. కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల సంతోష్, ప్రస్తుత వార్డ్ సభ్యులు మిట్టపల్లి దశరథ%శీ% లు సోషల్ మీడియా ద్వారా పలువురు దాతల సహకారంతో రూపాయలు 33,701 సమకూర్చారు. ఈ నగదును గురువారం బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి అందజేశారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు కావడంతో వారి చదువుకు కావాల్సిన ఏర్పాట్లు కూడా చేయడానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాండ్ల వేణు, ఎం.డీ. జమీల్, సిరపురం రాజు, పాల్గొన్నారు.



# బ్లాక్ డ్రెస్‌లో రకుల్ అందాల ఆరబోత

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ ఆమధ్య బాలీవుడ్ లో తెగ సందడి చేసింది. హిందీలో ఒకే ఏడాది అరడజనుకు పైగా సినిమాలు చేసిన ఈ అమ్మడు ప్రస్తుతం సౌత్ లో ఎక్కువ కనిపించడం లేదు. కానీ ఈ అమ్మడి యొక్క హాట్ ఫోటోలతో ఎప్పటికప్పుడు సౌత్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. బ్లాక్ డ్రెస్ లో టాప్ టు బాటమ్ సింగిల్ పీస్ డ్రెస్ లో ఈ అమ్మడు రచ్చ చేసింది. థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ క్లీ వేజ్ షో చేస్తూ మతి పోగొడుతోంది. హీరోయిన్స్ స్కిన్ షో చేయడం పెద్దగా వింతేం కాదు.. కానీ ఇలా స్టైలిష్ గా స్కిన్ షో చేయడం ద్వారా ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంటుంది. రకుల్ ఈ స్థాయి అందాల ఆరబోత రెగ్యులర్ గా జరుగుతూనే ఉంటుంది. అయితే బ్లాక్ లో ఈ అమ్మడిని చూడటం చాలా విభిన్నంగా ఉంటుందని మరోసారి ఆమె అభిమానులు మరియు నెటిజన్ లు కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయి అందాల ఆరబోత చేస్తే బాలీవుడ్ లో మళ్లీ బిజీ అయ్యే అవకాశాలు ఉంటాయని కొందరు అంటున్నారు. సౌత్ లో ముఖ్యంగా తెలుగు లో ఒకానొక సమయంలో మహేష్ బాబు వంటి స్టార్ హీరోకు కూడా డేట్లు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో సినిమాలు వదులుకుంది. అంతటి క్రేజ్ ను దక్కించుకున్న రకుల్ ప్రీత్ సింగ్ మళ్లీ తెలుగు లో ఎప్పుడెప్పుడు నటిస్తుందా అంటూ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.





# యాడ్స్ కోసం అందాల ఆరబోత

### నిర్మొహమాటంగా చెప్పిన జాన్వీ

ఈమధ్య చాలామంది నటీమణులు వెండి తెర మీద చూపించినా చూపించకపోయినా, సామాజిక మాధ్యమాల్లో మాత్రం విపరీతంగా అందాలు ఒలకబోస్తున్నారు. అందులో బాలీవుడ్ కి చెందిన జాన్వీ కపూర్ కూడా వుంది. జాన్వీ కపూర్ ప్రతి రోజు ఎదో ఒక ఫోటో, లేదా ఫోటోస్ పెడుతూ ఉంటుంది తన ఇన్స్టాగ్రామ్ లో. అభిమానులు ఆ ఫోటోస్ చూసి ఆమెకి ఫాలో అవుతూ వుంటారు. జాన్వీ ఇప్పుడు తెలుగు సినిమాల్లోకి కూడా అరంగేట్రం చేస్తూ వుంది. ఆమె ఎన్టీఆర్ పక్కన, కొరటాల శివ దర్శకత్వం లో వస్తున్నఎయటిఆర్30 సినిమాలో కథానాయికగా నటిస్తోంది. షూటింగ్ కోసం హైదరాబాద్ కూడా వచ్చింది.సినిమాలు ఒకపక్క చేస్తున్నా కూడా, జాన్వీ ఫోటోస్ అప్డేట్ మాత్రం ఆపకుండా చేస్తుంది. ఇదే విషయాన్ని ఒక ఇంటర్వ్యూ లో చెపుతూ తనకి కట్టాల్సిన ఇఎంఐలు ఉన్నాయని, అందుకనే అలంటి ఫోటోస్ పెడతా అని చెప్పుకొచ్చింది. ఆలా పెడితే ఫాలోవర్స్ పెరుగుతారని, ఆలా పెరగడం వలన యాడ్స్ వస్తాయని చెప్పుకొచ్చింది. జాన్వీ కపూర్ ఎప్పుడూ తన సినిమా పాత్రకి సంబంధం లేని ఫోటోస్ తన ఇన్స్టాగ్రామ్ లో అప్డేట్ చేస్తూ ఉంటుంది. సినిమా కోసం ఎలాగు బయట ప్రచారాల్లో పాల్గొంటుంది కాబట్టి, ఇక్కడ ఆ సినిమా పాత్రకి సంబంధించి ఫోటోస్ అప్డేట్ అందుకే చెయ్యటం లేదు అని కూడా అనింది.

### బలవంతపు మత మార్పిళ్లు...

# కేరళ స్టోరీ

### మే 5న వస్తున్న చిత్రం

హార్ట్ ఎటాక్ ఫేమ్ అదా శర్మ నటించిన లేటెస్ట్ మూవీ 'ది కేరళ స్టోరీ'. సుదీప్తో సేన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా.. మే 5న ప్రేక్షకుల ముందుకి రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా మూవీ ట్రైలర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. కేరళకు చెందిన 32,000 మంది మహిళలను బలవంతంగా మతమార్పిడి చేసి, ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్‌లో చేర్చుకున్నారని వచ్చిన ఆరోపించడంతో అప్పట్లో ఈ ఘటన సంచలనం సృష్టించింది. ఈ వాస్తవ కథ ఆధారంగానే 'ది కేరళ స్టోరీ' మూవీని తెరకెక్కించారు సుదీప్తో సేన్. ఇక ట్రైలర్ విషయానికి వస్తే.. 'షాలినీ ఉన్నికృష్ణన్, కేరళకు చెందిన హిందువు' అనే లైన్‌తో ప్రారంభమైంది. ట్రైలర్ లో ప్రతీ షాట్ వాస్తవికతకు దగ్గరగా ఉంది. మత మార్పిడి, అమ్మాయిలను పాకిస్తాన్‌కు అక్రమంగా తరలించడం, వాళ్ళని బంధించడం, హింసించడం వంటి దృశ్యాలు చాలా సహజంగా ఉన్నాయి. 'కేరళలో సాధారణ అమ్మాయిలను ప్రమాదకరమైన ఉగ్రవాదులుగా మార్చే ప్రమాదకరమైన గేమ్ జరుగుతోంది, అది కూడా అందరి కళ్ల ముందే' అని అదా శర్మ చెప్పిన డైలాగ్స్ ఆసక్తిని రేకెత్తించేలా ఉన్నాయి. ఇక మొత్తంగా చూస్తే.. ట్రైలర్ తో సినిమాపై అంచనాలను పెంచేశారు మేకర్స్. వాస్తవ ఘటనలతో వచ్చిన ది కాశ్మీర్ ఫైల్స్ మూవీలాగే ఈ మూవీ కూడా అద్భుతమైన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.

# చెప్పాల్సిన సమాధానాలు ఎన్నో?

మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ గా పొన్నియన్ సెల్వన్ సిరీస్ కోలీవుడ్ ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ భారీ తారాగణంతో తెరకెక్కింది. ఈ సిరీస్ లో పార్ట్ 2 ఏప్రిల్ 28న రిలీజ్ కాబోతోంది. కల్కి కృష్ణమూర్తి రాసిన ఐదు భాగాల నవలని రెండు పార్ట్స్ గా చేసి మణిరత్నం సినిమాగా ఆవిష్కరించారు. చోళులు పాండ్యుల మధ్య జరిగే ఆధిపత్య పోరు నేపథ్యంలో చారిత్రాత్మక కథగా ఈ మూవీ ఉంటుంది. తమిళనాడు రాచరిక చరిత్రలో భాగమైన రియలిస్టిక్ కథకి దృశ్యరూపం పొన్నియన్ సెల్వన్. అందుకే మూవీ చూస్తున్నంత సేపు హిస్టరీ లెసన్ చదువుతున్న ఫీలింగ్ కలుగుతుంది. ఇక చోళ రాజ్యంలో అంతర్గత రాజకీయ కుట్రలని ఈ మూవీలో ప్రధానంగా ఫోకస్ చేశారు. ఇదిలా ఉంటే ఈ పొన్నియన్ సెల్వన్ 2 కోసం చాలా ప్రశ్నలని మణిరత్నం పార్ట్ 1లో సృష్టించి వదిలేశారు. వాటికి రెండో భాగంలో పూర్తిగా క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. అందులో అసలు నందిని ఎవరు? కరికాలుడిపై ఆమెకి ఎందుకు అంత పగ ఎంతగానో ప్రేమించిన కరికాలుడిని వదిలేసి ఎందుకు వెళ్ళిపోయింది. పాండ్యరాజు వీరపాండ్యని ఎందుకు పెళ్లి చేసుకుంది అనేది ప్రధానంగా కథలో చెప్పాల్సిన సమాధానం. అలాగే తండ్రి వదులుకున్న రాజ్యాధికారాన్ని సామంతరాజులతో కలిసి మధురాంతకుడు సొంతం చేసుకుంటాడా? అతని రాజకీయ కుట్రలకి ఎలా ముగింపు పడింది. చోళ రాజ్యంలో ఎన్నో ఏళ్ళుగా పనిచేసే ఆర్థిక మంత్రి పళవెట్టురాయర్ కి కరికాలుడు అరుణ్మొళి వర్మన్ పై ఎందుకు అంత కోపం. అలాగే తనకంటే వయస్సులో చిన్నదైన నందినిని ఎలా పెళ్లి చేసుకున్నాడు. ఆమెకి ఎందుకు దాసోహం అయిపోయాడు. అరుణ్మొళి వర్మన్ పడవ ప్రమాదంలో చనిపోయినట్లు పీసీ 1లో చూపించారు. అయితే అతనునిజంగా చనిపోయాడా? ఎవరైనా కాపాడారా?. రాజ్యంలో జరుగుతున్న కుట్రలుకుతంత్రాలు అతను ఎలా తెలుసుకున్నాడు. వాటికి ముగింపు ఎలా పలికాడు. ఇక అరుణ్మొళి వర్మన్ చావుకి కారణం నందిని అని తెలుసుకున్న కరికాలుడు ఆమెపై ప్రతీకారం తీర్చుకున్నాడా?. అరుణ్మొళి ప్రమాదంలో ఉన్న ప్రతి సారి ఏనుగు మీద వచ్చి అతనిని కాపాడే ఆ ముసలావిడ ఎవరు. అరుణ్మొళి వర్మన్ కి ఆమెకి సంబంధం ఏంటి?. వందియ దేవన్ వివాహం చేసుకునే చోళ రాజకుమారి ఎవరు? చోళ రాజ్యానికి అతను రాజు అవుతాడా?. ఇక రాజ్యంలో కుట్రలని భగ్నం చేస్తూ ఉండే రాజనీతితో అందరిని మాయ చేసే కుందవి వదియదేవన్ ని పెళ్లి చేసుకుంటుందా? రాజ్యంలో కుట్రలు చేస్తున్న నందినిని ఆమె ఎలా ఎదుర్కొంటుంది?. రాష్ట్రకూటుల రాజు కార్తీకి కరికాలుడు ప్రాణభిక్ష పెడతాడు. అతను తిరిగి ఆదిత్య కరికాలన్ ప్రతీకారం తీర్చుకుంటాడా. ఇలా అనేక ప్రశ్నలకి మణిరత్నం ఈ సినిమాలో సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అవన్నీ చూపిస్తే మాత్రం కచ్చితంగా పొన్నియన్ సెల్వన్ మూవీకి మంచి ఆదరణ వచ్చే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com